ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 27, జనవరి 2024 16 పేజీలు



# రెపరెప లాడిన మువ్వన్నెల జెండా

8, 9వ పేజీలో...





## అన్ని రంగాల్లో జిల్లా..

# సమగ్రాభివృద్ధి

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**ఆకట్టుకున్న శకటాలు**

ఖమ్మం,జనవరి **26**, ప్రభాతవార్త : ఖమ్మం జిల్లా అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని, అన్ని రంగాల్లో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే చెప్పుకోదగ్గ ప్రగతి పథంలో పయనిస్తుందని ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం పేర్కొన్నారు. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో 75వ గణతంత్ర



2 లో..

## ధరణి పోర్టల్ స్థానంలో..

# భూ మాత

**త్వరలోనే కార్యాచరణ మొదలవుతుంది**

**రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్యసాయం రూ.10 లక్షలకు పెంపు**

**జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం విజయవంతం**

**ప్రగతిమైదానంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం, జనవరి **26** - ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమంలో ఎక్కువ సమస్యలు భూ సంబంధమైనవే రావడం ప్రభుత్వం గుర్తించిందని, అందుకే ధరణి పోర్టల్ స్థానంలో



# నేడు 'కూరాకుల'పై అవిశ్వాసం



2వ పేజీలో...

**హైకోర్టును ఆశ్రయించే అవకాశం**

**క్యాంపు నుండి డైరెక్టర్ల తిరుగుముఖం**

**డిసిసిబి చైర్మన్‌పై అవిశ్వాస అస్త్రం**

**వివి పాలెం సొసైటీలో సమావేశం**

# భట్టి సారూ.. కొంచెం కనికరించండి

**అడుగుకో మడుగు, గజానికో గొయ్యి..**

**ఇకనైనా మోక్షం కలుగునా**

**అధ్వానంగా పందిళ్లపల్లి టూ బోనకల్ రోడ్డు**

**చినుకు పడితే నరక యాతన**

**ఏండ్ల తరబడి మరమ్మతులకు నోచుకోని వైనం**

**కుప్పలు తెప్పలుగా ప్రాణాలు కోల్పోతున్న దుస్థితి**



2వ పేజీలో...

చింతకాని, ప్రభాతవార్త

అడుగుకో గొయ్యి, గజానికో గుంత.. ఇదీ చింతకాని పరిధిలోని ఖమ్మం టూ బోనకల్ రహదారి పరిస్థితి. ఈ మార్గం గుండా ప్రయాణించాలంటే వాహనదారులు



2 లో..

## పామాయిల్ రిఫైనరికి

# తుమ్మల నామకరణం

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అశ్వారావుపేట-దమ్మపేట మండలాల్లో అత్యంత శక్తివంతమైన అధునాతన పామాయిల్ మిల్లులున్న విషయాన్ని మళ్ళీ చెప్పక్కర్లేదు. సంవత్సరానికి గరిష్ఠంగా 3లక్షల మెట్రిక్‌టన్నుల గానుగ ఆడగలవవి. ఇదంతా కేవలం క్రూడ్‌పామాయిల్ (సిపిఓ) అనేదీ అందరికీ తెలిసిందే. ఈరంగంతో అనుబంధం లేనివారు చాలామంది ఏమనుకుంటారంటే.,మనం నిత్యంవాడే వంటనూనె ఇదేనేమో అని అపోహ పడుతుంటారు కానీ అది కరెక్ట్‌కాదు. ఈ క్రూడాయిల్ నుంచి మళ్ళీ మరో ప్రత్యేక ప్రాసెస్‌లో

**"ఖమ్మం ఆయిల్స్" పేరిట 2016లోనే హామీ**

**ఇప్పుడు అధికారం ఆయన చేతుల్లోనే**

**ఎంఎల్ఏ "జారె" రైతులకిచ్చిన మాటకూడా అదే**

**దీనికి విరుద్ధంగా ఫెడరేషన్ ప్రకటనలు**

**సస్పెన్స్‌కి తెరదించాలంటున్న ఉత్పత్తిదారులు**

# ధరణి పోర్టల్ స్థానంలో భూమాత

(మొదటి పేజీ తరువాయి..)

సమగ్ర భూ సమస్యల పరిష్కారం కోసం భూమాత పేరుతో పోర్టల్ తెస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో 75వ గణతంత్రదినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ వినూత్న ఆలోచన ఫలితంగా ఆవిష్కృతమైన భూమాత పోర్టల్ సేవలు, రెవెన్యూ చట్టం అమలు ద్వారా వ్యవసాయ భూముల క్రయ విక్రయాలు ప్రక్రియ సులభతరం చేయనున్నామన్నారు. ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లో రెండు మానవీయ పథకాలను ప్రారంభించుకోవడం చాలా సంతోషమని, ప్రజా సంక్షేమంలో ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం ఈ పథకాలు అని అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్ములను చేయాలన్న ప్రభుత్వ ఆలోచనలో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించుకన్నామని, ఈ పథకం మహిళలకు ప్రయాణ సౌలభ్యాన్ని కలిగిస్తుందన్నారు. ఆర్థిక పురోగతి సాధన లక్ష్యంగా వివిధ పనులకు వెళ్లే వారికి, విద్యార్థులకు, మధ్య తరగతి మహిళలకు, ట్రాన్స్‌జెండర్లకు ఉపయోగపడుతుందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని, పేదలకు మెరుగైన వైద్య సేవలు, సదుపాయాలు విషయంలో ఏ వ్యక్తి ప్రాణాలు కోల్పోకూడదని, ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే గొప్ప పథకాన్ని తిరిగి ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా సేవలను మరింత విస్తృత పరిచి 10 లక్షల వరకు ఉచిత వైద్యం పొందేలా తెచ్చిన పథకాన్ని ప్రారంభించుకున్నామన్నారు. ఈ పథకం పేదలకు, మధ్య తరగతి ప్రజలకు గొప్ప వరం, పేదవర్గాల ప్రజలు అనారోగ్యానికి గురైతే ఆర్థిక పరమైన ఇబ్బందుల నుంచి కాపాడేందుకు ఆరోగ్య తెలంగాణ వైపు అడుగు పడిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 37 వేల 530 మంది నమోదైందని, డిసెంబర్ 9న ప్రారంభమైన ఆరోగ్యశ్రీ 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంపు పథకంలో 252 మందికి వివిధ రకాల వైద్య సేవలు అందించారని, ఇందుకు గాను 3 లక్షల 71 వేల 500 రూపాయలు ఖర్చు చేశామన్నారు. ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్లి ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం ప్రజాపాలన ఆరు గ్యారెంటీల పథకాలకు ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. డిసెంబర్ 28న నుంచి జనవరి 6వ తేదీ వరకు ఆరు రోజుల పాటు జిల్లాలోని 481 పంచాయతీలు, 4 మున్సిపాలిటీల పరిధిలోని 105 వార్డుల్లో ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం రెండు గ్రామసభలు నిర్వహించి ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. ప్రతీ ధరఖాస్తును ఆన్‌లైన్ చేశామని, త్వరలోనే విచారణ చేస్తామన్నారు. అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జిల్లాలోని అన్ని శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

# అన్ని రంగాల్లో జిల్లా సమగ్రాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి..)

దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వంతనం స్వీకరించారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ప్రగతిపై ఆయన సందేశం ఇచ్చారు. పాఠశాలల విద్యార్థులచే చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ శాఖలలో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. స్వాతంత్ర్య సమరయోదులు, వనజీవి రామయ్యలను కలెక్టర్ ఈ సంద్భంగా సన్మానించారు. అభివృద్ధి పథకాల అమలుపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖలచే శకటాల ప్రదర్శనను ఆహుతులు ఆసక్తిగా తిలకించారు. ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ, వ్యవసాయ శాఖ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, విద్యా శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, అటవీ శాఖ, వైద్య ఆరగ్యో శాఖ, నీటిపారుదల, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ గురుకులాలు, ఫౌరసరఫరాల శాఖ, నీటి పారుదల, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలు తమ శాఖల కార్యకలాపాలను ప్రదర్శిస్తూ స్టాల్ ఏర్పాటు చేయగా కలెక్టర్, అతిథులు సందర్శించారు. గణతంత్ర వేడుకలలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీఎస్ జగ్జీవన్‌కుమార్, న్యాయమూర్తులు, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మధుసూదన్‌నాయక్, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ కలెక్టర్ మయాంక్‌సింగ్, శిక్షణా ఐపీఎస్ మౌనిక, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్‌సింగ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ రిఫైనరికి తుమ్మల నామకరణం

(మొదటి పేజీ తరువాయి..)

"రిఫైన్" చేసి, తద్వారా ఎడిబుల్ అయిల్ తీస్తారు. "పెట్రాక్" నుంచి రిఫైనరీ ద్వారా పెట్రోల్-డీజిల్ వగైరా ఉత్పత్తులు సమీకరించినట్లుగా అన్నమాట. కాగా.,ముడిసరుకు సమృద్ధిగా ఉండే ఈ ప్రాంతంలోనే "పామాయిల్ రిఫైనరి" స్థాపించడం అనేది సమంజసం. ఐతే ఇంతకాలం ఈ విషయంలో ఎవ్వరూ పెద్దగా పట్టించున్నదీ లేదు.,డిమాండ్ చేసింది అంతకన్నా లేదు. ఈసందర్భంగా ఒక ఆసక్తికర సందర్భాన్ని ఖచ్చితంగా ప్రస్తావించి తీరాలి. అదేమంటే.,2016 సంవత్సరం జూలై నెల్లో అప్పటి కెసిఆర్ ప్రభుత్వంలో కీలక మత్రిగా ఉన్న సమయంలో తుమ్మల.నాగేశ్వరరావు ఈ రిఫైనరీ ప్రస్తావన తెచ్చారు. నిజానికి ఆరోజుకి ఎవ్వరూ మాకిది కావాలని కూడా అడగలేదు. అయినా ఆయన ముందు చూపుతో దీన్ని ఆయనంతట ఆయనే కదిపారు. "ఖమ్మం బ్రాండ్" అయిల్స్ పేరుతో అశ్వారావుపేట-దమ్మపేట మండలాల పరిధిలో ప్రతిష్టాత్మక నూనెశుద్ధి కార్మాగారాన్ని స్థాపించాలని పత్రికాముఖంగానే ప్రకటించారు. ఆయన రైతు పక్షపాతి కాబట్టి, దీనిద్వారా అభివృద్ధికి బాటలు పడతాయని ఆశించారు. కాకపోతే తరువాతి కాలంలోని అనేక కారణాలతో ఈ కాంక్ష తీరలేదు.

**ఇక్కడి రైతుల్లో ఆశలు రేపింది ఫెడరేషనే:**


తుమ్మల నాగేశ్వరరావు అనేసి వెళ్ళిపోయారుగానీ, దీనిగురించి ఆ తర్వాత ఎవరూ పట్టించుకోలేదు. ఐతే ఎప్పుడైతే టిఎస్ ఆయిల్‌ఫెడ్ సిద్దిపేటలో దీన్ని స్థాపిస్తామని చెప్పడ ం మొదలెట్టిందో.,అదిగో అప్పటినుంచీ అసలు ఇదేంటనే ఆరాటం ఇక్కడి రైతులో పెరిగింది. మాటిమాటికీ అశ్వారావుపేట రావడం, దీన్ని గోకడం.,నాటి ఫెడరేషన్ పెద్దలకు ఇదో ఫ్యాషన్‌గా మారడంతో.,ఆసక్తి రగిలింది. దీనికితోడు అసలింకా సిద్దిపేటలో పామాయిల్ తోటలే పూర్తిస్థాయిలో పంటకు రాలేదు కదా.,మరి క్రూడాయిల్ ఉత్పత్తికే వీలులేనప్పుడు అప్పుడే "రిఫైనరి" ఏంటి.,అనే ఆలోచనలు పురుడుపోసుకున్నాయి. సిపిఓ సమృద్ధిగా ఉన్న మా ప్రాంతంలోనే దీన్ని పెట్టాలనే వాదనలు మొదలయ్యాయి. మా కష్టాన్ని ఎక్కడో సిద్దిపేటకు ఎలా తరలించుకుపోతారనే పెదవి విరుపులు పుట్టుకొచ్చాయి. దీనికి తోడు ఫెడరేషన్ పెద్దలు కొందరు ఈ ప్రాంతాన్ని "సెటిలర్స్" గా అభివర్ణిస్తూ నోరుజారడంతో పంతాలు రెట్టింపయ్యాయి. పెట్టుకుంటే మీరు సిద్దిపేటలో పెట్టుకోండిగానీ, మాకూ ఒక రిఫైనరీ కావాలంటూ రైతాంగం నుంచి డిమాండ్ ఆరంభమైంది.

**ఎంఎల్ఎ జారె హామీకి ఎండి కౌంటర్ :**

ఈ వ్యవహారం ఎక్కడిదాకా వచ్చిందంటే., మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి నిలబడ్డ జారె.ఆదినారాయణ సయితం.,తాను గెలిస్తే రిఫైనరి కోసం పాటుపడతానంటూ హామీ ఇచ్చేదాకా. 80శాతం ఉత్పత్తి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఉంది కాబట్టి ఈ డిమాండ్ న్యాయమైందనే అందరూ భావించారు. అనుకున్నట్లే జరిగింది. కాంగ్రెస్ సర్కార్ వచ్చింది. జారె ఎంఎల్ఎ అయ్యారు. ఆయన తన మాట నిలబెట్టుకోవడం ఇప్పుడు పెద్ద కష్టంకాదు. అందుకు ఆయనకూ తగిన సమయం కావాలి. మరి ఇంతలోనే ఈ హామీ పెండింగ్‌లో ఉండగానే.,మొన్నీమధ్యన తెలంగాణా ఆయిల్‌ఫెడ్ ఎండి అశ్వారావుపేటకు వచ్చి ఇచ్చిన స్టేట్‌మెంట్ గందరగోళానికి దారితీసింది. సిద్దిపేటలోనే రిఫైనరి అనే మాటని ఆయన నొక్కివక్కాణించారు. ఇది జరిగి 20రోజులు దాటింది. ఎంఎల్ఎ హామీ ఇస్తారు.,ఎండి వచ్చి అందుకు విరుద్ధంగా మాట్లాడతారు. దీన్ని జారె ఖండించి ఉండాల్సింది. అలా ఏమీ జరగలేదు. కాకపోతే ఈవిషయాన్ని ప్రభాతవార్త ఆయనవద్ద ప్రస్తావిస్తే తాను ఈ విషయంలో పాటుపడతానని మాత్రం చెప్పారు. సరే ఇదొక అంకం. చివరిగా ఇంకో కొసమెరపు ఏమంటే 2016లోనే అసలు ఎవరూ అడగకముందే తుమ్మల నాగేశ్వరరావు రిఫైనరి ప్రస్తావన తెచ్చారు. ఖమ్మం బ్రాండ్ అంటూ నామకరణం కూడా చేశారు. ఇప్పుడు సర్వం ఆయన చేతుల్లోనే ఉన్నది. అదే నిష్పత్తిలో రైతుల డిమాండ్లూ ఈరోజు పెరిగాయి. కాబట్టి ఆయన ఏం ఆలోచిస్తారో అందరి చూపూ నేడు తుమ్మల మీదనే ఉన్నది.

# ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు



ఖమ్మం,జనవరి 26, ప్రభాతవార్త ః

గణతంత్ర దినోత్సవ వేడుకలు ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు అట్టహాసంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయుడబ్ల్యుజే (టీజెఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. డా॥ బీఆర్ అంబేద్కర్ ఆశ్రయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు శెట్టి విజేత, ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్‌రెడ్డి, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగధీష్, అశోక్, శ్రీధర్ శాస్త్రి, జిల్లా కమిటీ సభ్యులు, నగర నాయకులు వి వెంకటకృష్ణారావు, వెంపటి నాయుడు, వి సంతోష్, పానకాలరావు, పులి శ్రీను, రోజా, మందుల వెంకటేశ్వర్లు, తెలుగు ప్రభ శ్రీనివాస్, అప్పారావు, పీసీడబ్ల్యు నరేష్, తిరుపతిరావు, డీసీఎన్ శ్రీను, ఎస్‌డి యాదగిరి, మురళి, నల్లమోతు శ్రీను, మోహన్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కూరాకులపై అవిశ్వాసం

(మొదటి పేజీ తరువాయి..)

రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి26:

రఘునాథపాలెం మండలం వి వెంకటాయపాలెం సొసైటీ చైర్మన్ కూరాకుల నాగభూషయ్యపై అవిశ్వాసం తీర్మానంపై 27వ తేదీ శనివారం ఉదయం ప్రత్యేక సమావేశం జరగనుంది జిల్లా సహకార శాఖ అధికారిణి ఈ మేరకు అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన నోటీసును తిరుగుబాటు సంఘం డైరెక్టర్లు 11 మంది ఆమెకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే సంఘ పరిధిలో మొత్తం 13 మందితో కలిసి నాగభూషయ్య ఈ సొసైటీ నుండి చైర్మన్‌గా ఎన్నికైన విషయం విదితమే. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో నాగభూషయ్యను ఎలాగైనా పదవినుంచి తొలగించాలనే లక్ష్యంతో మెజారిటీ డైరెక్టర్లు అవిశ్వాస అస్త్రాన్ని ఈ నెల 11వ తేదీన ప్రతిపాదించారు. దీనిపై డిసివో 27వ తేదీ అవిశ్వాస తీర్మానానికి ముహూర్తం నిర్ణయించి సంఘ పరిధిలోని మొత్తం డైరెక్టర్లుకు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న డైరెక్టర్లు 15 రోజులుగా గోవా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యాంపుల్లో వున్నారు. తాజా సమాచారం ప్రకారం విశాఖపట్నం సమీపంలోని అరకులో వున్నటువంటి 11మంది డైరెక్టర్లు శనివారం జరగనున్న అవిశ్వాస తీర్మానానికి నేరుగా వి వెంకటాయపాలెం సొసైటీకి చేరుకోనున్నారు. సొసైటీ చైర్మన్ పదవి మెజారిటీ డైరెక్టర్ల అవిశ్వాస తీర్మానంతో నాగభూషయ్య కోల్పోతే డిసిసిబి చైర్మన్ పదవి కూడా ఆటోమేటిగ్గా రద్దవుతుంది. గతంలో ఏకగ్రీవ సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన కూరాకుల సెంట్రల్‌బ్యాంకు డైరెక్టరుగా ఎంపికయ్యారు. అప్పట్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఊహించని రీతిలో ఖమ్మం డిసిసిబి చైర్మన్ పదవిని బిసికి రిజర్వు చేయడంతో కూరాకులను వరించింది. ఒకవేళ అవిశ్వాస తీర్మానంలో పదవిని కోల్పోతే నాగభూషయ్య ఇదే అంశంపై స్టే విధించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది ఒకదఫా డైరెక్టర్లలో ఒకరు కెవియట్ పిటీషన్ వేసివుండడంతో న్యాయస్థానం స్టే కు తిరస్కరించినట్లు విశ్వసనీయ సమాచారం. శనివారం ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మానం ఎన్నిక ఫలితాన్ని వెంటనే ప్రకటించకుండా ఈ నెల 30వ తేదీ వరకు రిజర్వులో ఉంచాలని న్యాయస్థానం ఆదేశించినట్లు కూడా తెలుస్తుంది. ఇదిలావుండగా అవిశ్వాస తీర్మానం జరిగే వివి పాలెం సొసైటీ వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

# భట్టి సారూ కొంచెం కనికరించండి

(మొదటి పేజీ తరువాయి..)

ఎవరైనా ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిందే. పందిళ్లపల్లి నుంచి బోనకల్ వరకు సుమారు 18 కిలో మీటర్ల మేర రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో పూర్తిగా రోడ్లు ఛిద్రం అవడంతో కుప్పలు తెప్పలుగా ప్రజలు ప్రాణాలు గాల్లోనే కలుస్తున్న సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి. అంతేకాకుండా మండలంలోని కొదుమూరు టూ అల్లీపురం వరకు ఇదే అధ్వానమైన రోడ్డు పరిస్థితి ఉండడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు భవనాల శాఖ పరిధిలోని ఈ రోడ్ల దుస్థితి సుమారు పదేండ్ల నుంచి ఇలాగే ఉన్నా పట్టించుకున్న నాధుడే లేకుండా పోయారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు బాగు చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు చుట్టూ కాళ్లు అరిగేలా ప్రదక్షిణలు చేసినా, ఎవరికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఆలకించే వారే కరవుయ్యారని తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ద్విచక్ర వాహనం నుంచి ఆర్టీసీ బస్సు వరకు ప్రయాణ సాధనమేదైనా సరే .. ఈ రోడ్డుపై ప్రయాణిస్తే ఒళ్లు హూనమే. ఇక వాహనాల సంగతి సరేసరి. రోడ్డు పూర్తిగా ధ్వంసమైనా, చిన్నపాటి వర్షానికే చెరువులను తలపిస్తున్న దుస్థితి నెలకొంది. కొత్త రోడ్డు వేయడం కాని, కనీసం మరమ్మతులు చేసే దిక్కు కూడా లేదు. సంబంధిత అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం చూసినా గాని ఏం తెలియనట్టు వ్యవహరించడం సిగ్గు చేటని ప్రయాణీకులు మండిపడుతున్నారు. గత పది ఏండ్లుగా స్థానిక ఎమ్మెల్యే ప్రతిపక్ష పార్టీ వ్యక్తి కావడంతో రోడ్డు మరమ్మతులకు నోచుకోకపోవడం జరిగి ఉండొచ్చు. కానీ ఇపుడు స్థానిక ఎమ్మెల్యే, సాక్షాత్తూ డిప్యూటీ సిఎం హోదాలో ఉండడంతో ఇకనైనా రోడ్డుకు మోక్షం కలిగి మరమ్మతులకు నోచుకుటుందని, వాహనదారులు, స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జాన్సన్ కిడ్జ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఖమ్మం, విద్యా విభాగం, ప్రభాతవార్త

నగరంలోని జాన్సన్ కిడ్జ పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూఇరా స్కూల్ డైరెక్టర్ భూమేశ్వర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం జాన్సన్ కిడ్జ ప్రిన్సిపల్ సౌభాగ్య మాట్లాడుతూ.. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జారె "గురు"తర బాధ్యత

### - విద్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి
### - తరగతి గదుల్లో నైపుణ్య శిక్షణ

*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికైన జారె ఆదినారాయణ తన ప్రత్యేకతను నిరూపించుకుంటున్నారు. రాజకీయాల్లోకి రాకపూర్వం ఉపాధ్యాయులు కావడంతో విద్య ప్రాముఖ్యతను ఎరిగిన గురువుగా తనవంతు బాధ్యతను నెత్తిన వేసుకుంటున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పాఠశాలలను సందర్శిస్తూ సమస్యలను తెలుసుకుంటూ పరిష్కార మార్గంవైపు దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్న సిద్ధాంతాన్ని నమ్మిన ఆయన విద్యార్థులలో చదువుతోపాటు విద్యార్థిలో దాగిన నైపుణ్యాలను వెలికితీసేందుకు సంకల్పించారు. అనుకున్నదే తడవుగా వేకువ ఫౌండేషన్ సహకారంతో నియోజకవర్గంలోని ప్రతీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నైపుణ్య శిక్షణను ప్రారంభించి అశ్వారావుపేట మండలంలోని నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ కార ్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిలో రకరకాల నైపుణ్యాలు దాగి ఉంటాయని వాటిని గుర్తించి వెలికి తీయడంతో పాటు వాటిని అభివృద్ధి పరిచేందుకు ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని చెబుతున్నారు. ఉపాధ్యాయులు దైనందిన తరగతుల నిర్వహణలో సమయం దొరకదు కావున ప్రత్యేకంగా తర్ఫీదునివ్వగల సంస్థచే విద్యార్థులకు నైపుణ్య శిక్షణను అందిస్తామని దీనికి అయ్యేఖర్చును తామే



భరిస్తామని ప్రతీ విద్యార్థి ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు విదేశాలలో స్థిరపడాంటే వారిలో నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ముందు వరుసలో నిలబడాలని అందుకే ఈ ప్రత్యేక శిక్షణ అందించేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. అదే విధంగా ఈ విద్యాసంవత్సరంలో 10వ తరగతి విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించే విధంగా కృషిచేసేందుకు విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెంపుదలకు, శ్రద్ధాశక్తులు కలిగించేందుకు ఈ శిక్షణలో మెలుకవలు ఉంటాయని అన్నారు. ప్రతీ విద్యార్థిలో నైపుణ్యంతోపాటు సమయ నిర్వహణ, లక్ష్యసాధన, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం వంటివి పెరగాల్సిన అవసరం ఉందని ఇవి సాధించగలిగితే ఏ రంగంలోనైనా ప్రతిభను కనబర్చగలుగుతారని అన్నారు. గత పదేళ్ళుగా విద్యారం తిరోగమనంలో దిగజారుకుంటున్న సమయంలో ప్రభుత్వం మారడం, అశ్వారావుపేట నియోజకవర్గానికి ఉపాధ్యాయుడే శాసనసభ్యునిగా ఎన్నిక కావడంతో నియోజకవర్గంలో విద్యాశాఖ రూపు రేఖలు మారనున్నాయి. విద్యాభివృద్ధి జరిగితేనే మిగతా అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయనేది కాదనలేని సత్యం. ఈ సత్యం తెలిసిన ఎమ్మెల్యే అవడంతో విద్యాభివృద్ధికి తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు.

**త్వరలో మరో ముందడుగుకు శ్రీకారం:**

ప్రస్తుత విద్యావ్యవస్థలో పెరుగుతున్న గురుకులాలు, అనేక సంక్షేమ వసతి గృహాల్లో విద్యాభ్యాసానికి జరిగే పోటీ పరీక్షల నుండి మొదలుకొని అనేక రకాలైన ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు, నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలను పొందేందుకు వారిని సంసిద్ధులను చేయాలనే సంకల్పంతో ఉచిత కోచింగ్ సెంటర్‌ను నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మారుమూల నుండి పోటీ పరీక్షల కోసం సుదూరంలో ఉన్న అనేక కోచింగ్ సెంటర్‌లకు విద్యార్థులు వెళ్ళి విద్యార్థులు వేలకు వేలు ఖర్చు చేయాల్సి వసు ంది. ఈ క్రమంలో తన పూర్వ విద్యార్థుల ద్వారా ఈ సమస్యను గ్రహించిన ఆయన నియోజకవర్గంలోనే విద్యార్థులకు, నిరుద్యోగులకు ఖర్చు లేకుండా ఉచిత కోచింగ్ సెంటర్‌ను అందుబాటులోకి తేనున్నారు. ఇలాంటి చర్యలు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని ఎంఎల్ఎ కృషి ఎంతో స్వాగతించదగినదని మేధావులు, ఉపాధ్యాయులు అంటున్నారు.

**నా ప్రధాన కర్తవ్యం: ఎమ్మెల్యే జారె**

ప్రజాప్రతినిధిగా బాధ్యత చేపట్టిన తరువాత విద్యాభివృద్ధికి కృషి చేయడం తన ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్యే జారె అంటున్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత తనపై ఉందని విద్యతోనే ఏదైనా సాధించగలం కాబట్టి ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరిస్తూ విద్యార్థిలో నైపుణ్యాలను అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



*దమ్మపేట రూరల్,జనవరి26 ప్రభాతవార్త :*

పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో భారత గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని జరిపారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రమానికి పూలమాలలు వేసి నివాళులలర్పించారు. అనంతరం మువ్వన్నెల జెండా ఆవిష్కరణ చేశారు. స్థానిక పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కూడా త్రివర్ణ జెండావిష్కరణ జరిపారు. అనంతరం కార్యకర్తలకు, గ్రామస్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత మొదటి సారిగా జాతీయ జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కక్కిరాల రమేష్, అత్తులూరి వెంకటరామారావు, పసుమర్తి పెద్దబాబు, చామర్తి గోపిశాస్త్రి,కందుల వెంకటేశ్వరరావు,ఆళ్ళ వెంకటేశ్వరరావు,పందేటి వెంకటేశ్వరరావు, ఏసుమణి, పగడాల కృష్ణ, గట్ల సర్వేశ్వరావు తదితరులు ఉన్నారు.

## అదనపు గదులు నిర్మించడం శుభ పరిణామం

### - ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి

*తల్లాడ, జనవరి 26, ప్రభాతవార్త*



ప్రజల భాగస్వామ్యంతో తహశీల్దార్ కార్యాలయంలోనే అదనపు గదులు నిర్మించడం శుభ పరిణామం అని ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి అన్నారు. శుక్రవారం ఎంపిడిఓ తహశీల్దార్ వి. రవికుమార్‌తో కలిసి అదనపు గదులను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఇరుకు గదులతో ఇబ్బందులు పడుతుండగా తహశీల్దార్ ప్రత్యేక దృష్టి సారించి గ్రామస్థుల సహకారంతో అదనపు గదులు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చేయడం ముదాహం అన్నారు. తహశీల్దార్ వి. రవికుమార్ మాట్లాడుతూ తాను ఇటీవలనే తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని, దీనికి తోడు నలుగురు జూనియర్ అసిస్టెంట్లు బదిలీపై రాగా, ఇబ్బంది కలుగుతుండటంతో ముందుగా సిబ్బందిని సమన్వయం చేసి, దాతల సహకారంతో అదనపు గదులను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందే తడవుగా అందరు ముందుకు రావడంతో గదుల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయడం జరిగిందని సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, డీలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## లారీ, స్కూటీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

*వైరా,జనవరి26,ప్రభాతవార్త:*

వైరా మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో స్కూటీ, లారీ ఢీకొని వ్యక్తి తీవ్ర గాయాలయ్యాయి. విజయవాడ రామకోటి నగర్‌కు చెందిన పువ్వాడ పరమేశ్వరరావు(54) మెడికల్ రిప్ పనిచేస్తుంటాడు. వైరాలో మెడికల్ షాపుల్లో మెడిసిన్ ఇచ్చి తిరిగి విజయవాడ వెళుతుండగా పాలడుగు వద్ద రాగానే ప్రమాదవశాత్తు లారీ ఢీకొని స్కూటీపై ఉన్న పరమేశ్వరరావుకు తీవ్ర గాయాలయ్యాయి. కాలు విరిగిపోవడం జరిగింది. 108 వాహనానికి సమాచారం ఇవ్వగా హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని కోటభానుసహన్, చిత్తారు గోపాలకృష్ణ ప్రథమ చికిత్స అందించి ఖమ్మంలోని శ్రీభవాని ఆర్థోపెడిక్ ఆసుపత్రికి మెరుగైన వైద్య సేవ నిమిత్తం తరలించారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





*ముదిగొండ,జనవరి 26, ప్రభాతవార్త :*

గణతంత్ర దినోత్సవాన్ని బాణాపురం గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ ఆవుల లక్ష్మారమ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని పాడారు. అనంతరం గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ.... డా॥ బీఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని, ఈ రాజ్యాంగానికి లోబడే మన చట్టాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి నాగమణి, మాజీ ఎంపీటీసీ పచ్చ సీతారామయ్య, సొసైటీ డైరెక్టర్ ఉన్నం పూర్ణచంద్రరావు, పోట్ల బాబు, వట్టికూటి వెంకటేశ్వర్లు, మర్రికంటి వెంకటేశ్వర్లు, బొడ్డు బొందయ్య, గుండాల వెంకటప్పయ్య, కారంగి సాయి, గ్రామ పంచాయితీ సిబ్బంది తోట దాసు, పుల్లారావు, నాగేశ్వరరావు, కృష్ణవేణి, మర్రి రామారావు, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చాగర్ల లక్ష్మయ్యకు ఉత్తమ అవార్డు

*కామేపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:*

తాళ్ళగూడెం గ్రామానికి చెందిన చాగర్ల లక్ష్మయ్యకు ఉత్తమ ఉద్యోగి అవార్డును శుక్రవారం అందజేశారు.భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ప్రశంసా పత్రంను అదజేశారు.లక్ష్మయ్య ఇల్లందు మార్కెట్ కమిటీలో సెక్యూర్టీ గార్డుగా బాధ్యతాయుతంగా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ నిర్దేశించిన లక్ష్యాలు అధిగమిస్తూ ఆదర్శంగా నిలిచారు. గత 32ఏళ్ళుగా విధులు నిర్వహిస్తున్నారు. బెస్ట్ అవార్డును స్వీకరించిన లక్ష్మయ్యను జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఎ అలీమ్.మార్కెట్ కమిటీ కార్యదర్శి పి.నిర్మల, గ్రేడ్ త్రీ కార్యదర్శి ఈ నరేష్,అసిస్టెంట్ మార్కెటింగ్ అధికారి జె.నరేందర్, సిబ్బంది అభినందించి లక్ష్మయ్య సేవలను కొనియాడారు.

## హనుమాన్ చాలీసా పారాయణం

*కామేపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:*

రామకృష్ణాపురం సువర్చల సహిత అభయాంజనేయ స్వామి దేవాలయంలో మండల దీక్ష హనుమాన్ చాలీసాలో పారాయణంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అవధూతేంద్ర భక్త మండలి కన్వీనర్ గొట్టుపర్తి శివాజీ భక్త బృందంతో హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా నిర్వహించారు.జై హనుమాన్ అంటూ దేవాలయం మొత్తం మారుమ్రోగిపోయింది.

## కామేపల్లి డాక్టర్ చందన కు ఉత్తమ అవార్డు

*కామేపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:*





కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ నెల్లూరి చందన కు ఉత్తమ అవార్డును జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అందజేశారు.బాధ్యతాయుతంగా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను ఉత్తమ అవార్డును అందజేశారు.ప్రశంసా పత్రంను అందించి అభినందించారు.అదే విధంగా పీహెచ్ఎన్ కళావతి, ఈజీఎస్ ఏపీవో శ్రీరాణి,పాతలింగాలలో పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న కార్తీక్‌లు ఉత్తమ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.శుక్రవారంజిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించిన 75వ, గణతంత్ర దినోత్సవ వేడుకలలో వారు కలెక్టర్ గౌతమ్, సీపీ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అనంతరం వారిని పలువురు అభినందించారు.కామేపల్లి పిహెచ్‌సిలో పార్మాశిష్టుగా పనిచేస్తున్న కొత్తపల్లి



కృష్ణారావు,పలువురు వైద్యసిబ్బందికి పిహెచ్‌సిలో నిర్వహించిన వేడుకలలోడాక్టర్ జి.శిరీష ప్రశంసా పత్రాలను అందజేసి వారిని అభినందించారు.




# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

<u>బూర్గంపహాడ్ ప్రభాతవార్త:</u>

గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం మండలంలో నిర్వహించచారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ తిరుమలచారి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో వివేక్రామ్, పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజుకుమార్, పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, మండల పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించారు. సొసైటీ కార్యాలయం ఆవరణలో సొసైటీ వైస్ చైర్మన్ ఆవుల నాగిరెడ్డి, బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి పి.నిర్మల, మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారి శంకర్, బూర్గంపహాడ్ ప్రింట్ అండ్ మీడియా ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షులు పండగ రాములు, మోరంపల్లి బంజరు వైద్యశాలలో వైద్యాధికారి రవీందర్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం నాగార్జునలు జాతీయ జెండాలను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం తెచ్చిన మహానుభావుల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. మిఠాయిలను పంపిణీ చేశారు. వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ఆట పాటలను నిర్వహించి బహుమతులను అందించారు. మండల కేంద్రంలోని స్థానిక న్యూసెంచరీ హైస్కూల్‌లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జాతీయ జెండాను



ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రధాన వీధుల నందు జాతీయ సమైక్యత నినాదాలతో ర్యాలీ కొనసాగించారు. ఈ ర్యాలీ స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు చేరుకుంది. ఈ ర్యాలీలో పలువురు విద్యార్థులు, జాతీయ నాయకులు వేషదారణలతో ఆకట్టుకున్నారు. నాగినేని ప్రోలు ప్రభుత్వ పాఠశాలలు పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు పలువురు గ్రామస్తులు ప్రోత్సాహక బహుమతులు విద్యార్థులకు అందజేశారు. శాంతి విద్యానికేతన్ కరెస్పాండెంట్ గోడపత్తి రాంబాబు తన తండ్రి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం పదో తరగతి పాఠశాల ఫస్ట్ వచ్చిన విద్యార్థినికి ప్రోత్సాహక బహుమతి అందజేశారు. శాంతి విద్యానికేతన్ స్కూల్లఓ చైర్మన్ పరాంకుశం సునీత జెండా ఆవిష్కరించారు. కరస్పాండెంట్ గోడపర్తి రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, సర్పంచులు సిరిపురపు స్వప్న, ఎంపీవో సునీల్ శర్మ, పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు, ఏపీవో విజయలక్ష్మి, డిప్యూటీ తహసిల్దార్ రాం నరేష్, ఆర్బలు నరసింహారావు, ముత్తయ్య, ఉపసర్పంచులు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు, ప్రింట్ అండ్ మీడియా గౌరవ అధ్యక్షులు బిజ్జం వెంకట్‌రామిరెడ్డి, గుద్దేటి ప్రవీణ్ కుమార్, తోకల మోహన్‌రావు, ప్రింట్ అండ్ మీడియా కార్యదర్శి అజ్మీరా వెంకన్న, ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, కోశాధికారి జక్కిరెడ్డి మల్లారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బర్ల జోషి, సభ్యులు గోడపర్తి రాంబాబు, ఏఈఓలు రవితేజ రెడ్డి, ప్రసాద్, నాగ వైష్ణవి, రెవెన్యూ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, స్థానిక గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**

బూర్గంపహాడ్ కాంగ్రెస్ కార్యాలయంలో బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బూర్గంపహాడ్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి దండలతో ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ ఉప సర్పంచ్ సాయి ప్రత్యూష, బూర్గంపహాడ్ మండల మహిళా అధ్యక్షురాలు భూక్య సుగుణ, జిల్లా మహిళా కార్యదర్శి బోడ దివ్య, బూర్గంపహాడ్ టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు, ప్రముఖ న్యాయవాది భజన సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు భజన ప్రసాద్, కువ్వారపు వెంకటేష్, పాసి కంటి నాగ మురళి, పోల్కొండ ప్రభాకర్, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>



75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను దుమ్ముగూడెం మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ పీ.చంద్రశేఖర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో జీ.ముత్యాలరావు, దుమ్ముగూడెం పోలీసు స్టేషన్ వద్ద సీఐ దోమల రమేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే దుమ్ముగూడెం పీహెచ్‌సీ వద్ద వైద్యాధికారి డా.పుల్లారెడ్డి, పర్ణశాల పీహెచ్‌సీ వద్ద డా.స్వప్నిత రెడ్డి, దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయం వద్ద ఎఫ్ఆర్‌వో కనకమ్మ, విద్యవనరుల కేంద్రం వద్ద ఎంఈవో సున్నం సమ్మయ్య, అలాగే దుమ్ముగూడెం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో వివిధ రాజకీయ పార్టీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## ఉత్తమ ప్రతిభ కనపరిచిన అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేత

<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>



దుమ్ముగూడెం మండలంలోని ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖలకు చెందిన అదికారులకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్, పీవో అధికారులకు ఈ ప్రశంసాపత్రాలను అందజేశారు. ఆర్లగూడెం ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి ఈ.ఉషారాణి, దుమ్ముగూడెం పోలీసు స్టేషన్ ఏఎస్సై పీ.శ్రీనివాసరావు, దుమ్ముగూడెం అటవీ శాఖకు చెందిన డీఆర్‌వో శోభన్‌నాయక్, కొత్తూరు గ్రామపంచాయతీ కార్యదర్శి సర్వేశ్వరరావు, ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న ఆపరేటర్ బొజ్జ చంద్రకళ, దుమ్ముగూడెం సర్వేయర్ పీ.నవ్య, తదితరులు ఉత్తమ అవార్డులతో పాటు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ప్రశంసాపత్రాలను అందుకున్న అధికారులను పలువురు సహచర సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు అభినందించారు.

## భక్తి శ్రద్ధలతో సత్యనారాయణవ్రతం

<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>

దుమ్ముగూడెం మండల పరిధిలోని కే.రేగుబల్లి గ్రామంలో ఉన్న క్రిష్ణాలయంలో పాండవకృష్ణ భజన మండలి వారిచే సత్యనారాయణ 15 దంపతులచే సత్యనారాయణ వ్రత సంకల్పం, పూజా కార్యక్రమాలు జరిగాయి. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా ఆర్గనైజర్ కర్నాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. వేదపండితులు నూతనాచార్యులు, శాస్త్రయుక్తంగా ఈ సత్యనారాయణవ్రత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు, జెట్టి విష్ణు, రాణి, సావిత్రి, కంట్ల సురేష్, సుందరి వేణి, వెంకటరత్నం, వెంకటరమణ, అశోక్, అనిత, పలువురు గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు పురస్కారం

**-ప్రజాపంపిణీలో ఉత్తమ అధికారిగా కస్తాల**

<u>భద్రాచలం, ప్రభాతవార్త :</u>



75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు, ప్రతిభను కనపరిచిన 418 మంది ఉద్యోగులకు శుక్రవారం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా భద్రాచలంలోని పౌరసరఫరాల శాఖలో డిప్యూటీ తహసిల్దార్‌గా పనిచేస్తున్న కస్తాల వెంకటేశ్వర్లు ఉత్తమ పురస్కార అవార్డు గ్రహీతగా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. విధుల పట్ల నిబద్ధతతో పనిచేస్తూ అటు ప్రజలకు, ఇటు అధికారులకు సమన్వయ కర్తగా ఉంటూ 1992లో ఉద్యోగంలో చేరిన నాటి నుండి నేటి వరకు 9 సార్లు పురస్కార అవార్డులు అందుకోవడం ఈయన ప్రతిభకు నిదర్శనం అని సహచర ఉద్యోగులు కొనియాడుతున్నారు. 1995లో వీఏవోగా బాధ్యతలు స్వీకరించి పంచాయతీ కార్యదర్శిగాను, వీఆర్‌వోగాను, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గాను పనిచేసి అంచెలంచెలుగా ఎదిగి నేడు డిప్యూటీ తహసిల్దార్ స్థాయిలో రెండవ సారి అవార్డును పొందారు. అంతేకాక రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్‌లో యూనియన్ తనకు అప్పగించిన బాధ్యతలను దిగ్విజయంగా నిర్వహిస్తూ భద్రాచలం డివిజన్ ప్రెసిడెంట్‌గాను, టీజీవో భద్రాద్రి జిల్లా సెక్రటరిగాను సేవలను అందించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కారం అందుకున్న కస్తాల వెంకటేశ్వర్లును సహచర ఉద్యోగులు, చౌకదుకాణ డీలర్‌లు, రైస్ మిల్లర్ల యజమానులు, కుటుంబసభ్యులు, పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

<u>భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:</u>



భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముందుగా విద్యాసంస్థల ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని లిటిల్ ఫ్లవర్స్ కళాశాల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్ బాబు జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరరం విద్యార్థులను ఉద్దేశించి విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు, రమేష్‌బాబులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర సంగ్రామంలో ఎంతోమంది ప్రాణాలు అర్పించి భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. స్వాతంత్రం పొందిన భారతదేశ ప్రజలందరికీ సమాన హక్కును కల్పిస్తూ రాజ్యాంగాన్ని రూపొందించుకొని జనవరి 26వ తారీకు నుండి పూర్తిస్థాయిలో స్వయం పాలనను ఏర్పాటు చేస్తుందని, తద్వారా 26 జనవరి నుండి స్వాతంత్రం పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిందని అన్నారు. లౌకిక ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచంలోనే మొదటి స్థానంలో భారతదేశం నేడు నిలబడిందని అన్నారు. విద్యార్థులు అత్యున్నతమైన విద్యను అభ్యసించి భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కళారూపాలు ప్రదర్శించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ నాయకులు చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి పండగ వాతావరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించగా ఈ వేడుకలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఎవరు ఎగుర వేయాలి

*బోనకల్, జనవరి 26, ప్రభాతవార్త*

మండల పరిధిలోని 22 గ్రామ పంచాయతీ కార్యాలయ వద్ద శుక్రవారం 75వ రిపబ్లిక్ డే సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 75 శాతం ప్రజా ప్రతినిధులు (సర్పంచులు ) 25 శాతం గ్రామ పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాత్రమే



ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగుర వేయాల్సి ఉంది. కానీ గ్రామాల్లో సర్పంచులకు అనుకూలంగా గ్రామ కార్యదర్శులు పని చేయడం వలన కార్యదర్శి హోదాను కూడా సర్పంచులకు కార్యదర్శులు అప్పగిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ జాతీయ జెండా



ఎగురవేసే విషయంలో కార్యదర్శులు తమ విధులను మర్చి పోతున్నారని మండల స్థాయిలో అధికారులు కూడా జాతీయ జెండాను రిపబ్లిక్ డే రోజు ఎగుర వేయాలని ఒకఅధికారి చెపుతున్నారు. మరో అధికారిని అడగ్గా పంచాయతీ అధికారిని అడిగి చెపుతాను అంటున్నారు. పంచాయతీ అధికారిని అడగ్గా తాను జిల్లాస్థాయి అధికారిని అడిగి చెపుతాను అంటున్నారు. సాయంత్రం ఈ అధికారులు ఎవరికి వారు తమకు ఏ సంబంధం లేనట్లు అడిగిన ప్రజలకు సమాధానం చెప్పకుండానే విషయాన్ని దాటవేశారు. ఈ విషయాన్ని ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు రిపబ్లిక్ డే రోజున జెండా ఆవిష్కరించేది అధికారులా, ప్రజాప్రతినిధులా తెలియజేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కొసమెరుపు : మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాయలం వద్ద ఎంపిడిఓ అశోక్ కుమార్ జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యాలయం వద్ద మండలాధ్యక్షురాలు ఎందుకు జాతీయ జెండాను ఎగుర వేయలేదు.



పంచాయతీలు సర్పంచులకు ఒక న్యాయం, మండలాధ్యక్షురాలికి మరొక న్యాయమా, ఎంపిడిఓకు ఒక న్యాయం, పంచాయతీ కార్యదర్శులకు మరొక న్యాయమా అని మండలంలో ఉద్యోగులు, మేధావులు, మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## కలకోట క్లస్టర్ ఏఈఓకు ఉత్తమ సేవా పురస్కారం

*బోనకల్, జనవరి 26, ప్రభాతవార్త*



గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలకోట క్లస్టర్ ఎఇఓ నాగినేని నాగసాయికి ఉత్తమ వ్యవసాయ విస్తరణాధికారిగా . కలెక్టర్ విపి.గౌతం చేతులు మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందు కున్నారు. క్లస్టర్ పరిధిలోని రైతులు సాంకేతిక పరమైన సలహాలు, సూచనలు తెలియపరుస్తూ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ విదులు నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలు రైతులకు క్షేత్రస్థాయిలో అమలు చేసే విధంగా తోడ్పడ్డారు.

## ఉత్తమ పురస్కారం అందుకున్న రైల్వే ఉద్యోగి

*బోనకల్, జనవరి 26, ప్రభాతవార్త*



మండలంలోని బోనకల్ రైల్వే ఉద్యోగి సావర్తి ధర్మేందర్ ఉత్తమ ఉద్యోగిగా సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ భర్తేష్ కుమార్ జైన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. గణ తంత్ర వేడుకల సందర్భంగా సికింద్రాబాద్‌లోని లాలాగుడా లోకో గ్రౌండ్‌లో నిర్వహించిన ఉత్సవాల్లో ఈ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో తాను ప్రదర్శించిన నైపుణ్యాలను పలువురు కొనియాడారు.

## సభాస్థల పరిశీలన



*చింతకాని, జనవరి 26, ప్రభాతవార్త*

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తొలిసారిగా మండలానికి విచ్చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నిర్వహించే పౌర సన్మాన కార్యక్రమానికి సభాస్థల ఏర్పాట్లను మండల కాంగ్రెస్ సీనియర్ నేతలు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తొలిసారిగా మండలానికి వస్తున్న భట్టి విక్రమార్క పౌర సన్మాన కార్యక్రమానికి గ్రామాల్లో అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు, సానుభూతి పరులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సభ స్థలాన్ని పరిశీలించిన వారిలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎఎంసి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిశోర్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, చింతకాని సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి, నాయకులు కిలారు మనోహర్, మజీద్ పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందుకున్న కోనేరు పద్మ

*ఎర్రుపాలెం,జనవరి 26, ప్రభాతవార్త :*



గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సేవలను గుర్తించింది. ఈ మేరకు వారికి ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్, సీసీ సునీల్‌దత్ చేతుల మీదుగా ఎర్రుపాలెం గురుకుల హాస్టల్ ప్రిన్సిపల్ కోనేరు పద్మావతి, ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కోనేరు పద్మ, పలువురు సిబ్బంది అభినందించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



*ఎర్రుపాలెం,జనవరి 26, ప్రభాతవార్త :*


ఎర్రుపాలెం ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో బి శ్రీనివాసరావు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి జాతిపిత మహాత్మాగాంధీ డా॥ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, తహాశీల్దార్ శారద, ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మువ్వెన్నల జెండా పతాకావిష్కరణ



*ఎర్రుపాలెం,జనవరి 26, ప్రభాతవార్త :*

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం నందు శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆలయ సూపరింటెండెంట్ కె విజయకుమార్చిఏ పతాకావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక దర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ, గ్రామ సర్పంచ్ మూల్పురి స్వప్న, ఆలయ అర్చకులు, సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## దళిత స్మశాన వాటిక వద్ద షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన

*బోనకల్, జనవరి 26, ప్రభాతవార్త*



మండలంలోని తూటికుంట్ల గ్రామంలో దళిత స్మశాన వాటిక దగ్గర సర్పంచ్ సహకారంతో షెడ్ నిర్మాణం కోసం శుక్రవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో చాలా సంవత్సరాల నుంచి దళితులు స్మశాన వాటికకు వెళ్లాలంటే ఇబ్బందులు పడే వారు. స్మశాన వాటిక చుట్టూ విపరీతంగా నీరు చేరి లోపలికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో నేడు స్మశాన వాటిక మొత్తం ఎర్రమట్టితోలించి ప్రజల సౌకర్యార్థం రెండు గదుల రేకుల షెడ్ నిర్మాణానికి సర్పంచ్ చేసిన కృషికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుళ్లూరు కొండలరావు, మాజీ ఎంపిపి తుళ్లూరి రమేష్, కాంగ్రెస్ నాయకులు తుళ్లూరు లక్ష్మి నర్సయ్య, ముత్తారపు కాటయ్య, కంచర్ల కృష్ణ, పనితి మల్లయ్య, పనితి రాయప్ప, దుంపల వెంకటేశ్వర్లు, పనితి బాలరాజు, సిపిఎం నాయకులు పాపినేని అప్పారావు, రమేష్ తెలుగు దేశం నాయకులు, టిఆర్ఎస్ నాయకులు, కెవిపిఎస్ నాయకులు నోముల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు బహుకరణ



*బోనకల్, జనవరి 26, ప్రభాతవార్త*

మండలంలోని గోవిందాపురం ఎల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ప్లేట్లు బహుకరించారు. వైరా ఎంఇఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు వారి తండ్రి కొత్తపల్లి పెద్దబసవయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్లేట్లు, ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిల్లా కోటయ్య, ఉపాధ్యాయులు, సర్పంచ్ ఉమ్మినేని బాబు, ఎంపిటిసి సునీత, ఉప సర్పంచ్ చంద్రయ్య, ఎస్ఎంసి చైర్మన్ కారంగులు లక్ష్మణ్, గ్రామ పెద్దలు కల్యాణపు నాగేశ్వరరావు, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

*బోనకల్, జనవరి 26, ప్రభాతవార్త*

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలో శుక్రవారం



వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పున్నమి చందర్, ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఆశోక్ కుమార్, స్థానిక పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ సాయికుమార్, ఎన్ఎస్పి డిఇ కార్యాలయం వద్ద డిఇ తమ్మారపు వెంకటేశ్వర్లు, ప్రభుత్వ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ , స్థానిక పిహెచ్‌సి ఆయుర్వేద వద్ద డాక్టర్లు, స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి కిరణ్, మండలంలోని పంచాయతీ కార్యలయం వద్ద, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కార్యాలయాలు, బ్యాంకుల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయం సూపరిటెండెంట్ , డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ గుగులోత్ లక్ష్మన్‌నాయక్, ఎపిఎం వివిధ శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ు పాల్గొన్నారు.




# పాల్వంచలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారులు, నాయకులు

*పాల్వంచ/ పాల్వంచ అర్బన్, జనవరి 26 - ప్రభాతవార్త:*

పాల్వంచ పట్టణం, మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. పాల్వంచలోని రాజీవ్ కూరగాయల మార్కెట్, సొసైటీ కార్యాలయం, పాత పాల్వంచలోని వెంగళరావు కాలనీ, నవభారత్ ప్రాంతాల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, జాలె జానకీరెడ్డి, ఎల్డీఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, బాలినేని నాగేశ్వరరావు, కందుకూరి రాము, చాంద్‌పాషా, మధు, భట్టు రాము నాయక్, సూర్యకిరణ్‌లు పాల్గొన్నారు. పాల్వంచలోని బాపూజీనగర్‌లో ఉన్న మహాత్మాగాంధీ ఫౌండేషన్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద పాల్వంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చలువాది ప్రకాష్ జాతీయ జెండా ఎగురవేశారు. పెండ్యాల కృష్ణ, తాటికొండ సురేష్, పెండ్యాల రోజాలక్ష్మి, జూపల్లి దుర్గాప్రసాద్, దాసరి రాము, చిరునోముల ప్రసాద్‌లు పాల్గొన్నారు. పాల్వంచ మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. ఆలయ ఈవో రజనికుమారి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. గౌరవ వందనం చేశారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల కొండలరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో విలేఖరులు అబ్బురాం, చంద్ర నరసింహారావు, రుద్రారపు సంజీవ్‌కుమార్, షేక్ సుభాని, పంజాల వెంకట్ గౌడ్, మాలోత్ నాగేశ్వరరావు, జగదీష్, మస్నా శ్రీనివాసరావు, పోటు పుల్లారావు పాల్గొన్నారు. పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. పాల్వంచ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఎల్డీఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, బీఎన్ చారీ, కట్టా సోమయ్య, రాము నాయక్, కొర్రాజుల విజయ్, రాంబాబు, హెచ్చ మధు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారికి ఘనంగా పంచామృతాభిషేకం

*పాల్వంచ అర్బన్, జనవరి 26 - ప్రభాతవార్త:*



మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి పంచామృతాభిషేకం చేశారు. అర్చకులు అమ్మవారి జన్మస్థలం వద్ద నుంచి అమ్మవారికి మేళతాళాలతో పూజలు చేసి మూలవిరాట్‌కు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో రజినికుమారి, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు చింతా నాగరాజు, కిలారు నాగమల్లేశ్వరరావు, గంధం వెంగళరావు, మాలోత్ సువాలి పాల్గొన్నారు.

## గౌతంపూర్ పంచాయతీలో గణతంత్ర వేడుక

*చుంచుపల్లి, జనవరి 26 - ప్రభాతవార్త:*



75వ గణతంత్ర దినోత్సవ వేడుకను గౌతంపూర్ పంచాయతీ కార్యాలయ ంలో నిర్వహించారు. సర్పంచ్ పొడియం సుజాత పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ పొన్నగంటి రాజు, రవీందర్, సొప్పరి క్రాంతి, ఉప సర్పంచ్ స్రవంతి, సెక్రటరీ జ్యోతి పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో గణతంత్ర వేడుకలు

*కొత్తగూడెం లీగల్, జనవరి 26 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం జిల్లా కోర్టు ఆవరణలో గణతంత్ర వేడుకలు జరిగాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్జీలు శ్యాంశ్రీ, భానుమతి, బత్తుల రామారావు, సుచరిత, బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, రావిలాల రామారావు, దుంద్ర రమేష్, కాసాని రమేష్, సంతోష్‌లాల్ సాహు, పిట్టల రామారావు, వైవై నాయుడు, అత్తులూరి మనోరమ పాల్గొన్నారు.

## జాతీయ నాయకుల చిత్రపటాలు పంపిణీ

*ములకలపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :*

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ సహకారంతో అందించిన స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల చిత్రపటాలను మండల ప్రముఖుల ఆధ్వర్యంలో ములకలపల్లి శిశుమందిర్ పాఠశాలకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెహరామణి, మండల ప్రముఖులు బత్తుల అంజి, బండి కొమరయ్య, శెనగపాటి సీతారాములు, శెనగపాటి రవి, తిరుపతిరెడ్డి, తాండ్ర ప్రభాకర్‌రావు, హెచ్ఎం జగన్, సాయి, సన్ని, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి

*ములకలపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :*



చత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చి తెలంగాణ, ఏపీలో ఏళ్ల తరబడి నివాసముంటున్న ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలని సామాజిక కార్యకర్త పోతుగంటి క్రాంతి కోరారు. శుక్రవారం ఆదివాసీ జీవన విధానం ఆధ్వర్యంలో తోగ్గూడెం వలస ఆదివాసీ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2వేల సంవత్సరం ముందు నుంచే వారు ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకుని ఇక్కడే జీవిస్తున్నారని, పోడు వ్యవసాయం చేస్తున్నారని నేటికీ వీరికి అటవీ హక్కుల పోడుపట్టాలు అందలేదన్నారు. ప్రభుత్వం వీరిపట్ల చిన్నచూపు చూస్తుందన్నారు. పక్క రాష్ట్రాల నుంచి వచ్చినంత మాత్రాన వీరు ఎస్టీలు కాకుండా పోతారా అని ప్రశ్నిస్తూ స్థానికులుగా వీరిని గుర్తించి షెడ్యూల్ తెగలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జీవన విధానం నాయకులు సోయం బాబూరావు, మడివి రాము, ఈసం విజయరావు, బషీర్ పాల్గొన్నారు.

## డ్రైవింగ్ ట్రైనింగ్ ఇచ్చి లైసెన్స్ ఇప్పించాలి

### -పంచాయతీ కార్మికుల నిరసన

*ములకలపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :*

పంచాయతీ కార్మికుల్లో అనుభవం, అర్హతను బట్టి డ్రైవింగ్ ట్రైనింగ్ ఇచ్చి లైసెన్స్ ఇప్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మండల జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం గుండాల మండలం సాయన పల్లి గ్రామంలో నీటిట్యాంకర్ తోలుతూ ట్రాక్టర్ బోల్తాపడి చనిపోవడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అనంతరం నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ప్రభుత్వం పంచాయతీ కార్మికులపై నిర్లక్ష్యం వహించకుండా కార్మికులకు కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ రూ.10లక్షలు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, చనిపోయిన కార్మికుని కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నల్లబ్యాడ్జీలతో నిరసన సైతం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



## ఉత్తమ అధికారులుగా కలెక్టర్‌చే అవార్డులు

*ములకలపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :*



ములకలపల్లి మండల పరిధిలోని పొగళ్లపల్లి సెక్షన్ పరిధిలో ఉత్తమ జూనియర్ లైన్‌మెన్‌గా మొగిలి సతీష్‌కు అవార్డు దక్కింది. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మొగిలి సతీష్‌కు కలెక్టర్ ప్రియాంక అల అవార్డును అందజేశారు. అదేవిధంగా జగన్నాధపురం పంచాయతీ ఉత్తమ కార్యదర్శిగా షేక్ ఇబ్రహీంకు కలెక్టర్ అవార్డును అందజేశారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

*ఆళ్లపల్లి జనవరి26 ప్రభాతవార్త:*



మండలకేంద్రంలో ఘణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘణంగా నిర్వహించారు.ప్రభుత్వ కార్యలయాలలోను పాఠశాలలోను వివద పార్టీకార్యలయాలోను జాతీయపతకాన్ని ఆవిస్కరించారు.ఫ్థానిక పోలీస్ ఠాణాలో ఎసై రతీష్ ఎంపిడీవో కార్యలంలో మర్తి రామారావు, తాశీల్దార్ కార్యలయంలో వీరబద్రం,రేగళ్లరేంజ్ మర్కోడు పారెస్ట్ కార్యలంలో రెంజర్ జెశ్వంత్ భగత్‌సింగ్ ఆళ్లపల్లి పారెస్ట్ కార్యలయంలో రేంజర్ నర్సింహరావు,భగత్‌సింగ్‌విగ్రంవద్ద స్థానిక వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య మహత్మ గాంధి విగ్రం వద్ద గౌరిశెట్టి నాగభూషణం జాతియపతాక జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు అదికారులు గ్రామపెద్దలు పాల్గోన్నారు.



# కొత్తగూడెంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

కొత్తగూడెం, జనవరి 26 - ప్రభాతవార్త: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కొత్తగూడెం పట్టణంలోని వివిధ పార్టీలు, సంఘాలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఏరియా జీఎం శాలెంరాజు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. బీఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో బీఎస్పీ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, నాగుల రవికుమార్, శనిగరపు నిరంజన్‌కుమార్, మాలోత్ వీరు నాయక్, అల్లకొండశరత్‌లు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం దత్తత పాఠశాల సరస్వతి శిశు మందిర్‌లో గణతంత్ర వేడుకలు జరిగాయి. సీనియర్ లయన్స్ క్లబ్ మెంబర్ కోనేరు పూర్ణచందర్‌రావు, మొరిశెట్టి మోహన్‌రావు, పల్లపోతు శ్రీనివాస్, కూరా శ్రీధర్, కొయ్యడ నగేష్‌లు పాల్గొన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ పాల్గొని జాతీయ పతాకాన్ని



ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, రాయుడు నాగేశ్వరరావు, చింతలచెర్వు శ్రీనివాసరావు, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, కొమ్ము వంశీ, మహిపురి ప్రభాకర్, రాజేష్ నాయక్, జల్లారపు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. రామవరంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, ఎండీ గౌస్, ఖాజాబక్ష్, షమీ, మజీద్, సూరిబాబు, దొమ్మేటి నాగేశ్వరరావులు పాల్గొన్నారు. కొత్తగూడెం సొసైటీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు కూచిపూడి జగన్నాథరావు, డైరెక్టర్లు బండి అమృతరావు, చందర్‌రావు, తీట్ల విజయకుమారి, పోటు వెంకటేశ్వరరావు, సంఘం సెక్రటరీ సారయ్య, సిబ్బంది, రైతులు బానోత్ శంకర్, కొమారి రవీందర్, రత్న పాల్గొన్నారు. రుద్రంపూర్‌లో ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గోపు కుమారస్వామి, చెరిపల్లి నాగరాజు, చిలక రాజయ్య, గౌస్, ఎండీ సత్తార్‌పాషా, విప్లవ్, భీముడు పాల్గొన్నారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో డీపీఆర్వో విభాగంలో ఉత్తమ సేవలు అందించిన ఏపీఆర్వో రాజేష్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## నిరుపయోగంగా వీధి వ్యాపారుల షెడ్లు

**- తాళాలకే పరిమితమైన ప్రజా మరుగుదొడ్లు**

**- బీఎస్పీ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్**

కొత్తగూడెం, జనవరి 26 - ప్రభాతవార్త: కొత్తగూడెం మున్సిపాలిటీలో లక్షల రూపాయలు నిధులతో చిరు వ్యాపారుల కోసం నిర్మించిన షెడ్లు నిరుపయోగంగా ఉన్నాయని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్ ఆరోపించారు. శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి ప్రభుత్వ ఆస్పత్రి వద్ద నిరుపయోగంగా ఉన్న షెడ్లను, తాళాలు వేసి ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపల్ పరిధిలో పట్టణ ప్రగతి పేరుతో చేపట్టిన పనులు ప్రజలకు కాకుండా కాంట్రాక్టర్లకు, రాజకీయ నాయకులకు, అధికారులకు, కమీషన్లకు మాత్రమే ఉపయోగపడ్డాయని ఆరోపించారు. జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, అరవ విజయ్, సందేల సందీప్, హరికృష్ణ పాల్గొన్నారు.



## గణతంత్ర రాజ్యాన్ని కాపాడుకుందాం

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం, జనవరి 26 - ప్రభాతవార్త:



స్వపరిపాలన లక్ష్యంతో సాధించుకున్న స్వాతం త్ర్యాన్ని అర్థవంతం చేసుకొని భిన్నత్వంలో ఏకత్వం అనే లక్ష్యాన్ని సాధించుకు నేందుకు ప్రత్యేక రాజ్యాం గాన్ని రూపొందించు కున్నామని, ఈ రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రతీ ఒక్కరూ తమవంతు కృషి చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆటో, భవన నిర్మాణ, హమాలీ అడ్డాలు, కార్మిక వాడలు, బస్తీలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. సర్వసత్తాక సామ్యవాద, లౌకిక ప్రజాస్వామిక, గణతంత్ర దేశంగా అవతరించిన భారత దేశాన్ని పరిరక్షించుకోవడంతో పాటు మన గణతంత్ర రాజ్యాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, బందెల నర్సయ్య, దుర్గారాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్‌లు పాల్గొన్నారు.

# చంద్రుగొండలో ఘనంగా గణతంత్ర వేడుకలు

చంద్రుగొండ, జనవరి 26 - ప్రభాతవార్త: చంద్రుగొండ మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సాదియా సుల్తానా, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రేవతి, పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్సై మాచినేని రవిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ దిమ్మె వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోవిందరెడ్డి, ఉన్నత పాఠశాల హెచ్ఎం కృష్ణకుమారి, పీహెచ్‌సీ ఎదుట డాక్టర్ తనూజ, రేంజ్ కార్యాలయం ఎదుట రేంజర్ ఎలయ్యలు జెండాను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్‌పాఠశాలల ఎదుట, ప్రభుత్వ కార్యాలయాల్లో, బ్యాంకుల వద్ద, ఆటోస్టాండ్ వద్ద తెరాస, తెదేపా దిమ్మెల వదనద జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. పోకలగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాలలో జరిగిన గణతంత్ర వేడుకల్లో వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి సరిత మినీ సేవా కేంద్రం పోకలగూడెం నిర్వాహకులు పంతులు బహుమతులు అందజేశారు. హెచ్ఎం సూరయ్య, ఉపాధ్యాయులు వీరన్న, విజయ్‌బాబు, నవీన్‌కుమార్, వీరన్న, నాగేశ్వరరావు, కుమారి, పీఈటీ యుగేందర్‌లు పాల్గొన్నారు.

**- బెస్ట్ ఫార్మాసిస్టుగా ఎం.లక్ష్మీ**

భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో చంద్రుగొండలోని పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఎం.లక్ష్మీ బెస్టు ఫార్మాసిస్టు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ చేతుల మీదుగా ఆమె ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఫార్మాసిస్టును వైద్యాధికారులు తనూజ, వెంకట ప్రకాష్, ప్రవీణ్‌కుమార్, సిబ్బంది అభినందించారు.






## జిల్లా గ్రంథాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 26 - ప్రభాతవార్త:



జిల్లా గ్రంథాలయం సంస్థ ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్‌రాజు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. గౌరవ వందనం చేశారు. మహనీయుల త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆపరేటివ్ అధికారి వెంకటేశ్వరరావుతో పాటు గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జి నవీన్‌కుమార్, గ్రంథపాలకులు వరలక్ష్మీదేవి, మణిమృదుల, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్‌లో ఉన్న శ్రీ శారద విద్యాలయంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. చిన్నారులు దేశనాయకుల వేషధారణలో పాఠశాలకు హాజరయ్యారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

చుంచుపల్లి, జనవరి 26 - ప్రభాతవార్త:



మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయిన ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీడీవో మంద మంగమ్మ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బదావత్ శాంతి, ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఎంపీటీసీ ఇళ్ల పరమేష్, ఆర్తీ మక్కడ్, భూక్యా రుక్మిణి, మండల కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్ కైరుల్లా, మండల సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా విద్యానగర్‌కాలనీలోని ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట మేనేజర్ బదావత్ జగన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాకేష్, హెచ్‌సీ నాగరాజు, క్లర్క్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్సై

పాల్వంచ క్రైం, జనవరి 26 - ప్రభాతవార్త:



పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో మథర్ థెరిస్సా ఆటో యూనియన్ ఎస్డీ నజీర్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. పాల్వంచ ఎస్సై బాణాల రాము జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీ రషీద్, ఆటో యూనియన్ నాయకులు నాని, హరివిల్ల పెద్దిబాబు, శ్రీను, హుస్సేన్, చందు, చిరంజీవి, రామకోటి పాల్గొన్నారు. పాల్వంచలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ స్వామి పాలొనగని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పాల్వంచ ఎంఆర్వో కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

వార్త



# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



కొత్తగూడెం : మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక అల



కొత్తగూడెం : గౌరవ వందనం స్వీకరిస్తున్నకలెక్టర్, ఎస్పీ



కొత్తగూడెం : అవార్డులు ప్రదానం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ




కొత్తగూడెం : సాంస్కృతిక కార్యక్రమాలు



ఖమ్మం : మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్



ఖమ్మం : కలెక్టర్ గౌతమ్, సునీల్ దత్



ఖమ్మం : ప్రదర్శనలు తిలకిస్తున్న కలెక్టర్ గౌతమ్




ఖమ్మం : శకటాల ప్రదర్శన



ఖమ్మం : శకటాల ప్రదర్శన



కొత్తగూడెం : అవార్డులు ప్రదానం చేస్తున్న దృశ్యం



ఖమ్మం కార్పొరేషన్




ఖమ్మం :






ఎర్రుపాలెంలో..




కారేపల్లిలో..




కొత్తగూడెం ఎడ్యుకేషన్



చంద్రుగొండలో..



చుంచుపల్లిలో..



కొత్తగూడెంలో..



ములకలపల్లి



మణుగూరులో..



నేలకొండపల్లిలో..




ఇల్లందులో..



అశ్వారావుపేటలో..



అశ్వాపురంలో..



వైరాలో..



బోనకల్‌లో..



కరకగూడెంలో..



కొణిజర్లలో..




# మణుగూరులో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 26 :** మణుగూరు మండలంలో రిపబ్లిక్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, బ్యాంకులు, అసోసియేషన్లు, యూనియన్ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, నిర్వాహకులు, పార్టీల నేతలు, విద్యాసంస్థల యజమాన్యాలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇందులో భాగంగా మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు,



బీటీపీఎస్ నందు సీఈ బిచ్చన్న, మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం దుర్గం రామచందర్, మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఏ.రమాకాంత్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాఘవరెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కారం విజయకుమారి, ఆర్టీసీ డిపో నందు మేనేజర్ టి స్వామి, ఆయా పార్టీ కార్యాలయాల నందు ఆయా పార్టీల నేతలు, మణుగూరు ఏరియా యూనియన్లు, అసోసియేషన్ల కార్యాలయాల్లో ఆయా యూనియన్ల నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించి గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. అదేవిధంగా అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా పంచాయతీల సర్పంచ్‌లు జెండాలు ఆవిష్కరించారు. వలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల నందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానంచేసిన శ్రీమతి తిప్పారెడ్డి సరోజిని

**అశ్వాపురం,జనవరి26,ప్రభాతవార్త.**



75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల వ్యవస్థాపకులు ప్రథమ ఉపాధ్యాయుడు స్వర్గీయ శ్రీమాన్ తిప్పారెడ్డి నారాయణరెడ్డి సతీమణి శ్రీమతి తిప్పారెడ్డి సరోజిని చేతులమీదుగా 15వేల రూపాయల విలువైన బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాస్టారి జ్ఞాపకార్థం ప్రతిసంవత్సరం విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు యోగాసనాలు, పిరమిడ్ల ఆకారంలో చేసిన విన్యాసాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. పాఠశాల 1990.91బ్యాచ్ పదవతరగతి పూర్వవిద్యార్థులు కుంట మల్లారెడ్డి శివ్వారపు రవీంద్రచారి మాట్లాడుతూ 10వ తరగతిలో ప్రథమ ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 6వేల రూపాయలు నగదు అందజేస్తామన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి కొల్లు జ్యోతిరెడ్డి మాట్లాడుతూ 10వ తరగతిలో నాల్గవ ఐదవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి 1000రూపాయలు అందజేస్తానన్నారు.ఈ సందర్భంగా తిప్పారెడ్డి సరోజినిని పేరెంట్స్ పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మల్లెలమడుగు మాజీ సర్పంచ్ సర్గం బలనర్సయ్య ఎస్ఎంసీ సభ్యులు కమటం వెంకన్న గ్రామపెద్దలు కొండా తిరుపతయ్య పేరెంట్స్ యెదెల్లి శ్రీను ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపీవరప్రసాద్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రవీంద్రలో ఘనంగా గణతంత్రదినోత్సవ వేడుకలు

**అశ్వాపురం,జనవరి26,ప్రభాతవార్త.**



మండలకేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ పాఠశాలలో గురువారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొడ్డ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరస్పాండెంట్ బి వెంకటేశ్వర్లు హాజరైనారు.ఈ సందర్భంగా ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల కారణంగా అందరికీ సమాన అవకాశాలు దక్కుతున్నాయన్నారు. ఉపాధ్యాయినిలు మమత గీత గౌతమి ఉదయశ్రీ గీత జ్యోతి రుధా నాగమణి విజయ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్న ఎంపిఓ

**పినపాక, జనవరి 26, ప్రభాతవార్త.**



75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవా పత్రాలకు మండల పంచాయతీ అధికారి కె.వెంకటేశ్వరరావు ఎంపిక అయ్యారు. కలెక్టర్ ప్రియాంక అలా శుక్రవారం ఎంపిఓకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. మండల పరిధిలోని పంచాయతీల అభివృద్ధి పనుల్లో భాగంగా సేవలు అందించినందుకు గాను ఎంపిఓ వెంకటేశ్వరరావుకు ఉత్తమ సేవ అధికారిగా ఎంపిక చేయడం జరిగింది. కలెక్టర్ ప్రియాంక అలా, ఎ స్పీ రోహిత్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ప్రశంసా పత్రం అందుకోవడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా శక్తివంచన లేకుండా విధి నిర్వహణలో కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగ బాధ్యతలో భాగంగా ప్రజలకు ఉత్తమ సేవలు అందించడం సంతృప్తికరంగా ఉంటుందన్నారు. తాను చేసిన సేవలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మహనీయుల ఆశయాలను కొనసాగిద్దాం

**-మణుగూరు రిపబ్లిక్ డే వేడుకల్లో పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 26 :** మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రజాభవన్‌లో శుక్రవారం రిపబ్లిక్ డే సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగం మౌళిక రూపాన్ని, విలువలను కాపాడుతూ మహనీయుల



ఆశయాలను కొనసాగించాగించడం అందరి బాధ్యత అన్నారు. ప్రజలకు మరింత దగ్గర అవుతూ ప్రజలకు మెరుగైన ప్రజాపాలన అందిస్తామని అన్నారు. అనంతరం పినపాక నియోజకవర్గ ప్రజలకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు ఆర్థిక సాయం అందించిన వైస్ ఎంపిపి

**పినపాక, జనవరి 26, ప్రభాతవార్త**



మండలంలోని భూపాలపట్నం పంచాయతీకి చెందిన కమల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను కలిసి దశదిన కర్మల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూపాలపట్నం గ్రామ పంచాయతీలో ఎవరికి ఎటువంటి ఆపద వచ్చినా తాను అన్ని విధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొర్స కృష్ణం రాజు, ఉపసర్పంచ్ నిట్టా వెంకటేశ్వర్లు, శ్రీను, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రవళి బహుమతులు అందించడం అభినందనీయం

**-మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 26 :**



పినపాక ఏజెన్సీ ప్రాంతంలోని మణుగూరులో రవళి సెల్‌పాయింట్ వారు ప్రజలకు ఖరీదైన బహుమతులు అందజేయడం అభినందనీయం అని మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలోని రవళి సెల్‌పాయింట్ 100 రోజుల బంపర్ డ్రాలో పాల్గొని డ్రాలోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ డ్రాలో మొదటి బహుమతిగా హోండా షైన్ వాహనాన్ని బీటీపీఎస్‌లో పని చేస్తున్న రవికుమార్ గెలుచుకున్నట్లు తెలిపారు. స్వశక్తితో ఇతర కార్పోరేట్ సెల్ కంపెనీల తాకిడిలను తట్టుకుని ఈ ప్రాంత ప్రజలకు తన వంతుగా బంపర్ డ్రా పేరుతో ఖరీదైన బహుమతులు అందిస్తున్నందుకు రవళి సెల్‌పాయింట్ నిర్వాహకులు పసునూరి రాముడు ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో సెల్ పాయింట్ మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, రామారావు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**పినపాక, జనవరి 26, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఇ.బయ్యారం సబ్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటప్పయ్యను కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షుడు చందా వరప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు ఎస్ఐ వెంకటప్పయ్యను పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు కొమరంచంటి, పడగ సాయి, కట్టంసాయి తదితరులు పాల్గొన్నారు.

## బాలవెలుగుకు ఇన్వర్టర్ వితరణ

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 26 :**




మణుగూరు మండలం సంతోష్‌నగర్‌లో గల బాలవెలుగు పాఠశాలకు శుక్రవారం సింగరేణి అధికారి ఏ.వెంకటేశ్వర్‌రెడ్డి ఇన్వర్టర్‌ను వితరణగా అందజేశారు. సింగరేణి ఉద్యోగుల ఆధ్వర్యంలో బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మణుగూరు ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి పాల్గొని మాట్లాడారు. నిరుపేద విద్యార్థులు చదువుకునే పాఠశాలకు సింగరేణి ఉద్యోగులు, అధికారులు సహాయ సహకారాలు అందజేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సభ్యులు రమా, కవిత, భాస్కరి, లక్ష్మీ, స్వర్ణ, శోభ, సరిత, శ్రీదేవి, సేవా సభ్యులు షాకీరా, జమీలా, సంధ్య, మాధవి, పద్మావతి, జగన్మోహన్‌రెడ్డి, కళావతి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

**అశ్వాపురం,జనవరి26,ప్రభాతవార్త.**

మండలపరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహశీల్దార్ స్వర్ణలత తెలిపారు.గురువారం 75వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 01నవంబర్2023నాటికి డిగ్రీ పూర్తయి మూడేండ్లు నిండిన పట్టభద్రులు ఫారం 18ద్వారా ఫిబ్రవరి 6వ తారీఖులోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వినియోగించుకున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





ఇల్లందు,అర్బన్,జనవరి,ప్రభాతవార్త26: 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడకలను ఇల్లందులో ఘనంగా నిర్వహించారు. ఈ సదందర్భంగ అన్ని ప్రభుత్వ కార్యాలయల తోపాటు, వలు ప్రధాన కుడళ్ళు, ప్రయివేట్ పాఠశాలలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే కోరం కనకయ్యఅయన క్యాంపు కార్యాలయం ప్రాంగనంలో జాతీ జెండాను ఆవిష్కరించి ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మున్సి పల్ కార్యాయలంలోచైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పాల ఇల్లందుల పాడు వద్ద ఉన్న గాంధీ బొమ్మవద్ద స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు సుధాకర్ జెండాను అవిష్కరించారు. ఇదిఇలా ఉండగ టీడీపీ అధ్వర్యంలోవారి కార్యాలయంలో ముద్రగడ వంశీ అధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఇల్లందు రూరల్ లో... మండలం వరిధిలో ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బాలరాజు, ఏఓ కార్యాలయంలో వాసవీరాణి, తహశీల్దార్ కార్యాలయంలో కోట రవికుమార్, ఏఫ్‌డీఓ కార్యాలయంలో వెంకన్న, వెలుగు కార్యాయలంలో ఏపీఎం దుర్గారావు, చల్లసముద్రం పాఠశాలలో ఎంఈఓ పిల్లి శ్రీనివాస్‌ల తోపాటు మండలంవరిధిలోని అన్ని పంచాయతీ కార్యాలయంలో అయా పంచాయతీల కార్యదర్శులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

వైరా,జనవరి26,ప్రభాతవార్త: పట్టణంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాలోతు రాందాస్‌నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం అని, మన దేశాన్ని గణతంత్ర దేశంగా ప్రకటించిన సుధినం ఈ రోజు అని సందర్భంగా దేశ ప్రజలందరికి 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. మున్సిపాల్ కార్యాలయంలో మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ జాతీయ జెండాను ఎగరవేశారు. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను వేద పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ



జూనియర్ కళాశాల వివిధ పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాల యంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఇంచార్జి కమీషనర్ కరుణాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు మాదినేని సునీత, బానోతు లక్ష్మీబాయి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బొర్రా రాజశేఖర్, శీలం వెంకటనర్సి రెడ్డి, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, పమ్మి అశోక్, పొదిలి హరినాథ్,



మిట్టపల్లి నాగి, చింతనిప్పు సుధాకర్, లయన్స్‌క్లబ్ సభ్యులు అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్‌రావు, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నంబూరు మధుసూదన్‌రావు, రాయపూడి వెంకటేష్, చింతోజు నాగేశ్వరరావు, హనుమాయమ్మ, వజినేపల్లి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగ ఫలితమే స్వతంత్ర భారతావని నిర్మాణం

కొణిజర్ల,జనవరి26,ప్రభాతవార్త: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యావత్ భారతావని ప్రతి సంవత్సరం జనవరి26న ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే గణతంత్ర వేడుకల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలో గ్రామగ్రామాన ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, మండల పరిధిలో గ్రామగ్రామాన ప్రభుత్వ, ప్రైవేటు



కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మొదటగా స్థానిక



పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శంకర్‌రావు సిబ్బందితో కలిసి మహనీయు చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండా ఎగరవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో కె.మహాలక్ష్మి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హుస్సేన్‌లు జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అధికారులు మాట్లాడుతూ బ్రిటీష్ వారి నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా మహనీయులు జరిపిన ఎన్నో స్వాతంత్ర్య ఉద్యమాలతో భారతదేశానినన ధాస్య శృంకలాల నుండి విడిపించి స్వాతంత్ర్యాన్ని అందించిన వారి త్యాగం వెలకట్టలేనిదని, అట్టి స్వతంత్ర భారత దేశానికి ప్రత్యేక రాజ్యాంగం ఉండాలని, రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేసి దానిలో ప్రధాన భూమికైన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కృషితోనే రాజ్యాంగం రూపుదిద్దుకొని అమలులోకి వచ్చిన రోజునే రాజ్యాంగ దినోత్సవం, గణతంత్ర దినోత్సవంగా వేడుకలను నేటికి ఘనంగా జరుపుకోవడం గర్వకారణమని, అట్టి మహనీయుల త్యాగాన్ని ప్రతిఒక్కరూ గుర్తించి వారి ఆదర్శ భావాలతో దేశ సమగ్రతకు శ్రేయస్సు, క్షేమానికి పాటుపడాలని కోరారు. ఈకార్యక్రమంలో మండలంలోని పలువురు అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మధు విద్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

వైరా,జనవరి26,ప్రభాతవార్త: స్థానిక వైరా మధు విద్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొట్టమొదటిసారిగా జాతీయ జెండా ఆవిష్కరణ మల్లెంపాటి వీరభద్రరావు చేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత, ప్రధానాలను గురించి విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వైరా శంకర్‌నాయక్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం, రోడ్డు భద్రత ప్రాముఖ్యత గురించి విద్యార్థిని, విద్యార్థులచే ప్రతి విద్యాలయం యొక్క ఉన్నతిని కొనియాడారు. క్రీడల పోటీలు విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం శంకర్‌నాయక్ చేతుల మీదుగా అందించారు. అనంతరం మధు విద్యాలయం వ్యవస్థాపకులు మల్లెంపాటి వీరభద్రరావు మాట్లాడుతూ సర్వసత్తాగా సామాన్య ప్రజాస్వామిక లౌకిక గణతంత్ర రాజ్యాంగాన్ని గురించి వివరించారు. తదుపరి విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు, ఉపాధ్యాయులు ఎం.ప్రసాదరావు, కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్, కోశాధికారి నర్మదా, కళాశాల ప్రిన్సిపాల్ రాంబాబు, సిబిఎస్ఈ ప్రధానోపాధ్యాయులు డివిఆర్.చారి, ఎస్.రాజేంద్రప్రసాద్, సౌజన్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## సింగరేణిలో గణతంత్ర వేడుకలు



ఇల్లందు,అర్బన్,జనవరి,ప్రభాతవార్త26: ఇల్లందు సింగరేణి ఏరియా పరిధిలో 75వ గణతంత్ర వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సింగరేణి 24 ఏరియా గ్రౌండ్‌నందు నిర్వహించి ఈ వేడుకల్లో జీఎం జాన్ ఆనంద్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగ పట్టనంలోని వలు పాఠశాలల




విద్యార్థులకువివిధ రకాల పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి జీఎం చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. దీంతోపాటు సింగరేణికార్మికులు వారు ప్రదర్శించిన అనేక ప్రతిభా కార్యాక్రమాల్లో వారికి సైతం బహుమతులను అందజేశారు. ఉత్తమ కార్మికులుగా ఎంపికైన వారినిఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యాక్రమంలో అన్ని శాఖల అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహశీల్దార్‌గా కోట రవికుమార్



ఇల్లందు,రూరల్,జనవరి,ప్రభాతవార్త26: 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగ ఇల్లందు తహశీల్దార్ కోట రవికుమార్ ఉత్తమ అధికారిగా ఎంపికైయ్యారు. ఈ సందర్భంగ ఆయన జిల్లా కలెక్టర్ ప్రియాంకఆలా,ఎస్పీ చేతుల మీదుగా ప్రసంశ పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగ ఆయనకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా మాదిగజేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి తదతరులు అయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 26 :



విద్యార్థులు ముఖ్యంగా రాజ్యాంగం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్ప తనాన్ని తెలుసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలోని మాంటిస్సోరి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శ్రీ సత్యభాస్కర ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడటంలో ప్రతి ఒక్కరు ముందుండాలని అన్నారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి చదువుకున్న స్కూల్‌కు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ఐకస్ థామస్ మాట్లాడుతూ దేశ పురోభివృద్ధికి విద్య ఎంతో అవసరమని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మదన్‌మోహన్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వెన్నల జెండా

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త**

మండలంలో 75వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద, పాఠశాలల వద్ద, వివిధ సంఘాలు, పలు కూడలిల వద్ద శుక్రవారం త్రివర్ణపతాకం రెపరెపలాడింది. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, స్థానిక హైస్కూల్‌లో, ప్రభుత్వ బాలుర పాఠశాలలో, బాలికల ఉన్నత పాఠశాలలో, అశ్వారావుపేట మేజర్ పంచాయతీ కార్యాలయం, పేరాయిగూడెం పంచాయతీ



కార్యాలయంలో, పోలీస్ స్టేషన్‌లో సిఐ కరుణాకర్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు,



పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద, గాంధీబొమ్మ సెంటర్‌లో, వ్యవసాయ కళాశాల వద్ద, ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద, ఐటిడిఎ



కార్యాలయం వద్ద, అటవీశాఖ రేంజ్ కార్యాలయం వద్ద, ఉద్యానశాఖ వద్ద, రవాణా శాఖ తనిఖీ కేంద్రం వద్ద, ప్రెస్‌క్లబ్ కార్యాలయం, పట్టణ ఆర్యవైశ్య సంఘం,మండలంలోని వివిధ సంఘాల ఆధ్వర్యంలో పలు కూడలిలో జెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా బాధ్యులు జెండా ఆవిష్కరణలు చేసి గణతంత్ర్యదినోత్సవ ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా



గుర్తుచేసుకున్నారు. ఎమ్మెల్యే జారె పట్టణంలోని పలు జెండా వందన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు




**దమ్మపేట, జనవరి 26 ప్రభాతవార్త:**

దమ్మపేట మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కిషోర్‌రెడ్డిని స్థానిక కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక స్టేషన్‌లో ఆయనను కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావు గంగాధర్‌రావు, పర్వతనేని ప్రసాద్, కుర్సం శ్రీను, ముళ్ళపూడి వెంకటేశ్వరావు, శ్రీధర్, వెంకయ్య, రఫీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**దమ్మపేట, జనవరి 26 ప్రభాతవార్త**

75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, తదితర కూడలిల వద్ద జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. దమ్మపేట పంచాయతీ కార్యాలయంల, ఎంపిడిఓ కార్యాలయంలో, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ముజాహుద్దీన్, పోలీస్ స్టేషన్‌లో, ఐసిడిఎస్ కార్యాలయంలో, అంగన్‌వాడీ కేంద్రాల్లో, గాంధీబొమ్మ సెంటర్‌లో, ఎటిడబ్ల్యూఓ కార్యాలయంలో ఎటిడబ్ల్యూఓ, భగత్‌సింగ్ సెంటర్‌లో, పశువైద్యశాలలో, ఎంఇఓ కార్యాలయంలో ఎంఇఓ కె లక్ష్మి, ఉన్నత పాఠశాలలో, సొసైటీ కార్యాలయంలో, కోపరేటివ్ బ్యాంకల



వద్ద జెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి. అనంతరం పలువురు వక్తలు గణతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యత, జాతీయ పతాక ఔన్నత్యాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**అశ్వారావుపేట రూరల్, జనవరి 26 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో పేద విద్యార్థికి ఫీజుల నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. శుక్రవారం స్థానిక గౌతమి పబ్లిక్ స్కూల్‌లో గణతంత్ర్య వేడుకలు ఘనంగా జరగ్గా ఈ వేడుకలో పాల్గొన్న లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దూబకుంట్ల దుర్గారావు నిరుపేద మహిళకు వారి పిల్లల ఫీజుల నిమిత్తం రూ.5వేలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సి లయన్ కొఠారు చలపతిరావు, కంచర్ల రామారావు, శీమకుర్తి వెంకటేశ్వరావు, జూపల్లి బ్రహ్మారావు, కోటగిరి మోహన్‌రావు తదిరులు పాల్గొన్నారు.

## ఎస్సై కిషోర్‌రెడ్డిని సత్కరించిన కాంగ్రెస్ నాయకులు




**దమ్మపేట రూరల్,జనవరి26 ప్రభాతవార్త :**

గత మూడు రోజుల క్రితం విధుల్లో హాజరైన ఎస్సై కిషోర్‌రెడ్డిని గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో కిషోర్‌రెడ్డిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇక్కడ దమ్మపేటలో ట్రైనీ ఎస్సైగా కొంత కాలం విధులు నిర్వహించానని, తదుపరి ప్రక్కనే ఉన్న ములకలపల్లి మండలంలో ఎస్సై గా విధులు నిర్వహించానని తెలిపారు. చట్టానికి వ్యతరేకంగా ఎవరు వ్యవహరించినా చట్టపరమైన చర్యలు ఉంటాయని, అన్ని సమయాలలో ఎవరైనా స్టేషన్‌కు వచ్చి తమ ఫిర్యాదులను నేరుగా అందజేయవచ్చునన్నారు. సమాజంలో ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిగినా తన దృష్టికి తీసుకువచ్చి పోలీసులతో ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. శాలువాతో సత్కరించిన వారిలో మండల కాంగ్రెస్ నాయకులు రావు గంగాధరరావు, మందలపల్లికి చెందిన పర్వతనేని ప్రసాద్, సర్పంచుల సంఘం కార్యదర్శి కుర్సం శ్రీనివాసరావు, ఉధ్యమనాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు,సుగాని శ్రీధర్ బాబు, సీనేని వెంకయ్య నాయుడు,వార్డు సభ్యులు రఫీ,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు చిన్నశెట్టి పవన్ మెమోరియల్ ట్రస్ట్ బహుమతులు



**దమ్మపేట రూరల్,జనవరి26 ప్రభాతవార్త :**

భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందించారు. పట్టణానికి చెందిన చిన్నశెట్టి పవన్‌కుమార్ చిన్న వయస్సులోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన జ్ఞాపకార్థం తండ్రి చిన్నశెట్టి యుగంధర్ ప్రతి సంవత్సరం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థులకు దాదాపుగా 15 వేల రూపాయల విలువైన బహుమతులను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా హాజరైన యువజన కాంగ్రెస్ నాయకులు చామర్తి గోపిశాస్త్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించడం ఎంతో అధృష్టంగా భావించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకోసం ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయ సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్‌సిలో గణతంత్ర వేడుకలు



**అశ్వారావుపేట అర్బన్, జనవరి 26 ప్రభాతవార్త:**

స్థానిక కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో శుక్రవారం 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సిహెచ్‌సి సూపరింట్‌డెంట్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి సిబ్బందికి బెస్ట్ ఎంప్లాయిమెంట్ పురస్కారాలు అందజేశారు. అదే విధంగా సిబ్బందికి క్రీడా పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం సూపరింట్‌డెంట్ మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా పని చేసి మన వైద్యశాలకు మంచి పేరు తీసుకురావాలని వచ్చే ఏడాది మనకు అవార్డు వచ్చేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాధా రుక్మిణి, ఆర్‌ఎంఓ కృష్ణకాంత్, డాక్టర్ అరుణ్ కాంత్, డాక్టర్ భవ్య, రామలక్ష్మి, కృష్ణ, జిలానీ, నర్సులు, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ హై స్కూల్‌లో డిఎస్‌ఆర్ టాలెంట్ హంట్



**కారేపల్లి, జనవరి 26, ప్రభాతవార్త :**
విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాలైన సామాజిక, క్రీడా, సాంస్కృతిక శ్రద్ధ చూపాలని రాణించాలని ఎమర్జీన్ పెస్టిఫైడ్ కంపెనీ జోనల్ మేనేజర్ టిఎన్ చారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు శ్రీనివాస్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సంరద్భంగా డిఎస్‌ఆర్ టాలెంట్ హంట్ 2024లో భాగంగా ఎమర్జీన్ కంపెనీ డీఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు సేవా ఆగ్రోస్, న్యూ ఆదిత్య సాయి ఎంటర్‌ప్రైజేష్, సహస్ర ఎంటర్‌ప్రైజేస్ సహకారంతో కారేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు డా॥ సుధాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్దానిక ఎరువులు పురుగుమందుల దుకాణాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించమాన్నరు. అన్ని రంగాలలో రాణించినప్పుడే భవిష్యత్తులో తమ లక్ష్యాలను ఎదర్కొనేటప్పుడు ఎదరయ్యే అవరోధాలను సులువుగా చేధించవచ్చున్నారు. దేశభక్తి , రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ పోటీలను 8,9,10వ తరగతిని విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించాలన్నారు. వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి బి తేజస్విని, ద్వితీయ బహ/మతి ఎం చక్రధర్, తృతీయ బహుమతి ఏ వికాస్‌లు గెలుపొందగా, వకృత్వ పోటీలలో ప్రథమ బహుమతి ఏం చక్రధర్, ద్వితీయ బహుమతి బి తేజస్విని, తృతీయ బహుమతి బి ప్రియాంకలు గెలుపొంది నట్లు పేర్కొన్నారు. గెలుపొందిన విద్యార్ధిని విద్యార్థులకు షీల్డ్‌తో పాటు సర్టిఫికెట్ సైతం అం దజేశామన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని విద్యార్థులు తమ సృజనాత్మకతను మెరుగుపరుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సామినేని రాఘువులు, కాటేపల్లి నవీన్, కాటేపల్లి కార్తీక్, కాటేపల్లి సామ్రాట్, చిన్ని ప్రవీణ్‌కుమార్, డిఎస్‌ఆర్ గ్రూప్ సభ్యులు జి రవికుమార్, బి తరుణ్, ఉపేందర్, రాంబాబు, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్‌కు టీవీ వితరణ



**కారేపల్లి,జనవరి 26, ప్రభాతవార్త :**
కారేపల్లి మండలం గాదేపాడు అంగన్వాడీ సెంటర్‌కు గడిపర్తి వీరభద్రరావు శుక్రవారం టీవీ వితరణ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధనకు వీరభద్రరావు తన తండ్రి గడిపర్తి రోశయ్య సోదరుడు గడిపర్తి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్ధం రూ. 12వేలు విలువైన టీవీని అందజేశారు. అదే గ్రామానికి చెందిన దాచేపల్లి శ్రీనివాసరెడ్డి, చిన్ని పిల్లల కుర్చీలను అందజేశారు. సర్పంచ్ స్వప్న సూర్యకుమార్ మాట్లాడుతూ.... చిన్నారులకు అవసరమైన వస్తువులను అంగన్వాడీ సెంటర్‌కు దాతలు బహుకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దాచేపల్లి కృష్ణారెడ్డి, కేలోత్ సూర్యకుమార్, వేములపల్లి రామ్మూర్తి, పుచ్చకాయల వెంకటేశ్వర్లు,, మద్దెబోయిన సత్యనారాయణ, ఇస్మాయిల్, విద్యాకమిటీ చైర్మన్ మేకల లింగయ్య, ఉపాధ్యాయులు గుత్త శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే వేడుకలలో సీఐ, ఎస్సై

**కారేపల్లి,జనవరి 26, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్ నందు మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ పాషా ఆద్వర్యంలో జనవరి 26రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. కారేపల్లి సీఐ తిరుపతిరెడ్డి జాతీయ పతకాన్ని ఎగరవేశారు. చట్టాల్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని నిబంధనల కనుగుణంగా నడుచుకుంటే ఏలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. రహదారుల మార్గాల్లో వాహనదారులు వేగం నియంత్రణ పాటించడంతోపాటు తగు జాగ్రత్తలు తీసుకుంటే రహదారి ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. ఆటోలలో సీట్టింగ్ కెపాసిటీకి మించి ప్రయాణీకులను తీసుకెళ్ళరాదన్నారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి ఎస్ఐ పి రామారావులతో పాటు నగేష్, శేషు, దాందాస్, మాను పాల్గొన్నారు.

### షాదీఖానా త్వరితగతిన పూర్తి చేపిస్తా: ఎమ్మెల్యే

**వైరా,జనవరి26,ప్రభాతవార్త:**
వైరాలోని మసీదుకు కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ హాజరయ్యారు. కమిటీ సదర్‌లు సాదరంగా టోపిలతో స్వాగతం పలికి, శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మత పెద్దలు షేక్ సోందుసాహెబ్, సయ్యద్ అన్వర్ ఎమ్మెల్యేకు పలు సమస్యలతో వినతిపత్రం అందించారు. షాదీఖానా మార్గమద్యలో ఆగినందు వలన అతి త్వరగా పూర్తి చేసి ఇప్పించమని వైరాలో ఈద్గా స్థలం ఇప్పించమని, స్మశానవాటికకు వెళ్లేందుకు రహదారి సిసి రోడ్డు నిర్మించాలని కోరారు. దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిచి త్వరితగతిన పూర్తి చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మాజీ మార్క్‌ఫెడ్‌వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, శీలం వెంకటనర్సి రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పాలేజి నర్సింహారావు, పొదిల హరినాథ్, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, రాంపూడి రోశయ్య, ముస్లీం మత పెద్దలు, మసీదు కమిటీ బాధ్యతలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు

**కారేపల్లి,జనవరి 26, ప్రభాతవార్త :**
సింగరేణి కాంగ్రెష్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రిపబ్లిక్ డే వేడుకులు ఘనంగా నిర్వహించారు. స్దానిక బస్టాండ్ సెంటర్ సమీపంలో గల రాజీవ్ విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని వేశారు. ఈ సందర్బంగా పలువురు నేతలు మాట్లాడుతూ.... రాజ్యాంగ ప్రకారం ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని గుర్తు చేశారు. భిన్నత్వంలో ఏకత్వం సమాజ అభివృద్ధి ఏజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను 6గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాద్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, వాంకుడోత్ గోపాల్‌నాయక్, తాజుద్దీన్, పొలగాని శ్రీనివాస్, ఓరుగంటి రంగనాథ్, ఈసాల ఛామాదేవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కారేపల్లి,జనవరి 26, ప్రభాతవార్త :**
కారేపల్లి మండల వ్యాప్తంగా శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల రెవిన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహాశీల్దార్ కే లక్ష్మీ, ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎం చంద్రశేఖర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై పుష్పాల రామారావు, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో జయరాజు, ప్రభుత్వ ఆస్పత్రిలో డా॥ సురేష్, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్‌వో సిద్దార్ధరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, మాదారం గ్రామ పంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శి నరేష్‌లు మువ్వన్నెల జెండాలను ఎగురవేసి, జాతిపిత మహాత్మాగా:దీ, రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు దేశానికి చేసిన సేవల గురించి వివరించారు. అదే విధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాద్యాయులు, మిగతా కార్యాలయాలలో అధికారులు, గ్రామ పంచాయితీ కార్యాలయాలలో సర్పంచులు మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. పలు పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వ్యక్తిత్వ వికాస, కబడ్డీ తదితర పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ మాలోత్ శకుంతలా, కిషోర్, జడ్పీటీసీ జగన్, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, మండల అధికారులు, సీఐ తిరుపతిరెడ్డి, పోలీసు సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి వీరప్రతాప్ (టోనీ), మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర, నరేష్ నాయక్, డెవలప్‌మెంట్ టౌన్‌షిప్ ఐఎన్‌టీయుసీ కార్యాలయం ముందు యూనియన్ నాయకులు డి రాములు, కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యా యులు, సొసైటీ డైరెక్టర్లు, ఫారెస్ట్ సిబ్బంది, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.




## విద్యార్థులకు రూ. 10వేలు వస్తువులు వితరణ



**కారేపలి, జనవరి 26, ప్రభాతవార్త :**
సింగరేణి మండలం ప్రభుత్వ పాఠశాల పోలంపల్లి, యుపీఎస్ పొలంపల్లితండా విద్యార్థులకు ధరావత్ రామదాసు, సునీత దంపతులు తమ కుమారుడు ధరావత్ దినేష్ పుట్టినరోజు పురస్కరించుకొని వారి జ్ఞాపకార్థం పిల్లలకు మధ్యాహ్న భోజనానికి కావాల్సిన ప్లేట్లు, గ్లాసులు, వాటర్ బాటిళ్ళు పాఠశాలలకు గోడ గడియారంను శుక్రవారం గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు. ఇటీవల విద్యార్ధి అయిన దినేష్ మృతి చెందటంతో పాటు జనవరి 26పుట్టినరోజు సందర్బంగా పాఠశాలలకు గోడ గడియారాలు విద్యార్థులకు పలు రకాల వస్తువులను తల్లిదండ్రులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సక్రునాయక్, మాజీ సర్పంచ్‌ధారావత్ బద్రునాయక్, అల్లం వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ కోటయ్య, బదియా, తేజ, తులసిరాం, వార్డు మెంబర్లు, సంపత్, సుమన్, గణేష్, స్కూల్ హెడ్మాస్టర్లు రాంబాబు,వీరన్న, స్కూల్ టీచర్లు, అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మీ, అనంతలక్ష్మీ, సరోజ, గ్రామ పెద్దలు వీరన్న, ధోని, కళ్యాణ్, లక్ష్మణ్, రాజు, వినాయక్, శివ, విద్యా కమిటీ చైర్మన్ భీముడు, మంగీలాల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

**కారేపల్లి,జనవరి 26, ప్రభాతవార్త :**



భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని మండల టీఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు పెదబోయిన ఉమా శంకర్ శ/క్రవారం పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్బంగా మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెదబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ నేతలు, ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులు కారేపల్లిలో గల తెలంగాణ తల్లి విగ్రహం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్బంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ.... భారత రాజ్యాంగం ముందు తరాలకు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని తెలుపుతూ సమ సమాజ నిర్మాణానికి మార్గదర్శకంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్‌నాయక్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మండల టీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ధారావత్ ఫౌంద్యా నాయక్, కో ఆప్షన్ సభ్యుడు ఎండి అనిఫ్, సింగరేణి, ఎంపీటీసీ జడల వసంత, సొసైటీ డైరెక్టర్ రోశయ్య, దేగల ఉపేందర్, నాయకులు చందునాయక్, గంగరబోయిన సత్యం, బానోతు కోటి, ఆదరల రాములు, హోటల్ రాము తదితరులు పాల్గొన్నారు.

## తపాలా జీవితభీమాలో అవార్డు అందుకున్న జూగుంట్ల రమాదేవి

**కొణిజర్ల,జనవరి26,ప్రభాతవార్త:**
తపాలా జీవిత భీమాలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జూగుంట్ల రమాదేవి శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సూపరిండెంట్ అధికారి బానోతు రవికుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. తపాలా శాఖలో వివిధ రకాల స్కీము పథకాలపై అత్యధిక ప్రతిభ కనబరిచిన వారికి తపాలా జీవిత భీమాలో అత్యధికంగా పాలసీలు సేకరించిన రమాదేవికి అవార్డును గౌరవప్రదంగా వేడుకల సందర్భంగా అందజేశారు.

# కల్లూరులో ఘనంగా గణతంత్ర వేడుకలు

**కల్లూరు, జనవరి 26, (ప్రభాతవార్త)**

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం కల్లూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, కార్యాలయాల్లో జెండాలు ఆవిష్కరించారు. ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ డివిజన్ అధికారి అశోక చక్రవర్తి, పోలీస్‌స్టేషన్‌లో రఘు, ఎస్సీ వసతిగృహంలో స్టాలిన్, మేజర్ పంచాయితీలో సర్పంచ్ నీరజ, పంచాయితీ రాజ్ కార్యాలయంలో రాంబాబు, ప్రభుత్వాసుపత్రిలో నవ్యకాంత్, విద్యుత్ కార్యాలయంలో గణేష్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి రఘు, తహశీల్దార్ కార్యాలయంలో సాంబశివుడు, పశు సంవర్ధక శాఖలో కార్యాలయంలో మమత, మార్కెట్ కమిటీ కార్యాలయంలో పంతులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆనంద్, బిసి వసతి గృహంలో రామారావు, గురుకుల కళాశాలలో




రఘు కళ్యాణి, ఐసిడిఎస్ కార్యాలయంలో కృష్ణకుమారి, ఎన్ఎస్‌పి కార్యాలయంలో ఆనంద్‌బాబు, డిఈ కార్యాలయంలో లక్ష్మణరావు, ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పెద్దకోరుకొండి విద్యుత్ కార్యాలయంలో తిరుపతయ్య, చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో తబస్సుం, సొసైటీలో చైర్మన్లు, పాఠశాలలలో ఆయా ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొని జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...**

గణతంత్ర వేడుకలను కాంగ్రెస్ మండల కమిటి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదేశాల మేరకు కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఇంచార్జి భాగం ప్రభాకర్ చౌదరి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అత్తునూరి రంగారెడ్డి, లక్కినేని కృష్ణ, పాపబత్తిని నాగేష్, జే. శ్రీనివాసరావు, భూక్యా శివకుమార్‌నాయక్, యాస శ్రీకాంత్, తురాబ్ అలీ, సంఘం రామకృష్ణ, శీలం కృష్ణారెడ్డి, బైర్ల కాంతారావు, దామాల రాజు, ఉబ్బన కరుణాకర్, బానోత్ వంశీ, పసుపులేటి శ్రీనివాసరావు, బుక్యా కృష్ణ, అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మర్లపాడులో అగ్ని ప్రమాదం



**కల్లూరు, జనవరి 26, (ప్రభాతవార్త)**

కల్లూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో శుక్రవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్ఐ స్టాలిన్ తెలిపిన వివరాల ప్రకారం.. మర్లపాడులో శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని రెండు పూరి గుడిసెలు, ఒక వరి గడ్డి వాము పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. ఆ గృహాల ప్రక్కనే ఉన్న మదుపల్లి బాబురావుకు చెందిన మదుపల్లి బాబురావుకు సంబంధించిన వరిగడ్డి వాము కూడా పూర్తిగా దగ్ధమైంది. ఆస్తి నష్టం సుమారు రూ. 3 లక్షల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. సర్పంచ్ యశోద, కాంగ్రెస్ నాయకులు వీరబాబు, సురేష్‌లు స్థానికుల సహకారంతో సత్తుపల్లి అగ్ని మాపక కేంద్రం వారి సహకారంతో మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు తక్షణ సహాయంగా క్రింద బియ్యం అందజేశారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకుని అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తామని తెలిపినట్లు స్థానికులు తెలిపారు.

# తల్లాడలో ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు

**తల్లాడ, జనవరి 26, (ప్రభాతవార్త)**

తల్లాడ మండలంలో 75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ వి. రవికుమార్, మండల కార్యాలయం వద్ద ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, గ్రామపంచాయితీ





కార్యాలయం వద్ద సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఓ యండి. తాజుద్దీన్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై పి. సురేష్, ఆసుపత్రి వద్ద డాక్టర్ రత్న మనోహర్, సొసైటీ వద్ద నాగబాబు, ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద ఎస్.కె. ఖాదర్‌బాబు, రాజేష్, రేంజర్ కార్యాలయం వద్ద అరవింద్, రింగ్ రోడ్‌వద్ద కాపా సుధాకర్, తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాల వద్ద హెచ్‌ఎం. పి. ప్రసూన జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలభారతి, అన్నారుగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు విచిత్ర వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీను, వీరమోహన్‌రెడ్డి, దుండేటి వీరారెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, దగ్గుల రఘుపతిరెడ్డి, గోవిందు శ్రీను, గిద్దావర్లు యం. భాస్కర్, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## నృత్యం చేసి ఆకట్టుకున్న షేక్ సన

**తల్లాడ, జనవరి 26, (ప్రభాతవార్త)**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బాలభారతి విద్యాలయంకు చెందిన ఓ చిన్నారి విచిత్ర వేషధారణలో ఆకట్టుకుంది. ఐదవ తరగతి చదువుతున్న షేక్ సన గణతంత్ర దినోత్సవం సందర్భంగా నృత్యం చేసి, ఆకట్టుకుంది.

# స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధిపై దృష్టి సారించండి

**తల్లాడ, జనవరి 26, (ప్రభాతవార్త)**

చదువుపై ఉన్న మమకారంతోనే ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పిల్లలను ప్రోత్సహించడం కోసం తన వంతు కర్తవ్యంగా విలువైన బహుమతులను అందజేస్తున్నట్లు పాఠశాల పూర్వ విద్యార్థి అయిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సామినేని ఉపేందర్‌రావు వెల్లడించారు. శుక్రవారం జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్‌ఎం పి. ప్రసూన అధ్యక్షతన బహుమతి ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది పేద విద్యార్థులే చదువుకుంటారని, వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించినప్పుడే పిల్లలు అన్నిరంగాల్లో



రాణిస్తారని, పూర్వ విద్యార్థులు స్థిరపడి సేవ చేయాలనుకున్నప్పుడు తాను చదువుకున్న పాఠశాల స్థితిగతులపై ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. చదివిన చదువును పది మందికి పంచినప్పుడే సార్థకత లభిస్తుందని, అదే లక్ష్యంతో పూర్వ విద్యార్థులు ఆలోచించి, చదువుకున్న పాఠశాలకు వన్నె తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలోనే పూర్వ విద్యార్థి అయిన పైడిపల్లి శరత్‌బాబు పదికి పది జిపిఏ సాధించే విద్యార్థులకు రూ. 50 వేలు ఇస్తానని ప్రకటించగా వేమిరెడ్డి లూర్దురెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గత సంవత్సరం పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి రూ. 15 వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ పి. శేషభూషణం, ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, దగ్గుల కమలాకర్‌రెడ్డి, ఉంగరాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కోదండరామ్‌ను కలిసిన రామకోటంరాజు

**తల్లాడ, జనవరి 26, (ప్రభాతవార్త)**



గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన కోదండ రామ్‌ను తల్లాడకు చెందిన ఉద్యమకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. రామ కోటం రాజు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మలిదశ ఉద్యమంలో తల్లాడలో తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న రామకోటం రాజుకు కోదండ రామ్‌తో సత్సంబంధాలున్నాయి. తెలంగాణ ఉద్యమంలో కోదండరామ్ జేఏసి చైర్మన్ కీలకపాత్ర పోషించడంతో గవర్నర్ కోటాలో ఎన్నికైన కోదండరామ్‌కు రామకోటం రాజు శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# ఐదేళ్ళ పాలన సంతృప్తినిచ్చింది

**- అంజనాపురం సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్**

**తల్లాడ, జనవరి 26, (ప్రభాతవార్త)**

గ్రామపంచాయితీ సర్పంచ్‌గా ఐదేళ్ళ పాలన తనకు సంతృప్తినిచ్చిందని అంజనాపురం సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్ అన్నారు. మరో నాలుగు రోజుల్లో పదవీ కాలం ముగుస్తున్న నేపథ్యంలో 75వ గణతంత్ర వేడుకల్లో పాలకవర్గం, ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకర్‌రావు, ఉప సర్పంచ్ పులి కృష్ణయ్యతో కలిసి మాట్లాడుతూ గ్రామపంచాయితి అభివృద్ధికి తన శక్తి మేరా కృషిచేశానని ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల అనంతరం పంచాయతీ అభివృద్ధిని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేయడం జరిగిందని



పాలకవర్గం సభ్యులతో పాటు గ్రామస్తులు కూడా పూర్తి సహకారం అందించారని, గ్రామస్తులకు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ ఎంఎస్ఓగా తిరుపతిరావుకు అవార్డు

**తల్లాడ, జనవరి 26, (ప్రభాతవార్త)**



తహశీల్దార్ కార్యాలయంలో ఎంఎస్ఓగా విధులు నిర్వర్తిస్తున్న ఎన్. తిరుపతిరావుకు ఉత్తమ ఎంఎస్ఓగా అవార్డు తీసుకున్నారు. శుక్రవారం ఖమ్మంలో కలెక్టర్ వి.పి. గౌతమ్ నుండి ప్రశంసాపత్రం అందుకున్నారు. విధి నిర్వహణలో ఎంఎస్ఓగా అంకిత భావంతో పనిచేయడంతో అవార్డుకు ఎంపిక కావడం పట్ల తహశీల్దార్ వి. రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. తనకు ఉత్తమ ఎంఎస్ఓగా అవార్డు కార్యాలయ సిబ్బంది సహకారం వల్లే వచ్చిందని తనకు అవార్డు రావడానికి కృషిచేసిన తహశీల్దార్‌కు ఎంఎస్ఓ కృతజ్ఞతలు తెలిపారు.

## చిరంజీవిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొప్పురావూరి

**వైరా, జనవరి26, (ప్రభాతవార్త):** పద్మవిభూషణ్ మెగాస్టార్ డాక్టర్ చిరంజీవిని తెలంగాణ రాష్ట్ర చిరంజీవి అభిమాన సంఘం స్టేట్ ప్రెసిడెంట్ కొప్పురావూరి శబరినాథ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగునాట వెండి తెరపై అనేక చిత్రాలు నిర్మించి ప్రపంచ దేశాల్లో అభిమానులను సంపాదించుకున్న ఏకైక నటుడు మన అభిమాన నటుడు పద్మవిభూషణ్ డాక్టర్ చిరంజీవిని కలిసి శుభాకాంక్షలు తెలపడం నాకు చాలా సంతోషంగా ఉందని, ఎల్లప్పుడూ చిరంజీవి అభిమాన సంఘం తరపున ఆరాధిస్తూనే ఉంటామని అన్నారు.

# ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నేలకొండపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:** 75వ జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం నేలకొండపల్లి మండలంలోని వివిద ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలు, కార్యాలయాల వద్ద అత్యంత ఘనంగా వేడుకగా నిర్వహించారు. నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, తహసీల్దార్ కార్యాలయం



వద్ద మండల తహశీల్దార్ జి.అనురాధబాయి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడివో కే.జమలారెడ్డి, సబ్‌ట్రెజరరీ కార్యాలయం వద్ద ఎస్‌టివో ఎన్‌వి కృష్ణారావు, ఎక్సైజ్ స్టేషన్ వద్ద సిఐ పోశెట్టి, నేలకొండపల్లి కోఆపరేటివ్ బ్యాంక్ వద్ద మేనేజర్ రమ్యశ్రీ, స్దానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి ఎన్.దేవేందర్, పోలీసు స్టేషన్ వద్ద స్దానిక ఎస్సై బి.సతీష్, స్దానిక గ్రంధాలయం వద్ద లైబ్రేరియన్ బి.బాబు జాతీయ త్రివర్ణ పతాకాలను ఎగురవేసారు. అలాగే, స్దానిక గౌతమీ జూనియర్ కళాశాల నందు, గౌతమ్ స్కూల్ నందు జీతాయ జండాలను ఎగురవేసారు. అలాగే, వివిద ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలు, ఎస్‌బిహెచ్, ఎన్‌జిబి, ఆంధ్ర బ్యాంక్‌ల వద్ద జాతీయ పతాకాలను ఎగురవేసారు. అంతేకాక, రాజేశ్వరపురం, చెరువుమాధారం, నేలకొండపల్లి గ్రామాలలోని



ప్రభుత్వ బాలురు, బాలికల వసతిగృహంల వద్ద ఆయా హస్టళ్ళ సంక్షేమాధికారులు జాతీయ పతాకాలను ఎగుర వేసారు. అలాగే, పైనంపల్లి, చెన్నారం, నాచేపల్లి, బోదుబండ గ్రామాలలోని సహకార సంఘాల కార్యాలయాల వద్ద ఆయా సంఘాల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి



శ్రీనివాసరావు, వందనపు నాగేశ్వరరావు, తన్నీరు సత్యనారాయణ, అనంతు కాశయ్య జాతీయ జండాలను ఎగురవేసి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం, మిఠాయిలు పంపిణీ చేసారు.

**సీనియర్ అసిస్టెంట్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు అందజేత**

ఖమ్మం నగరం నందు జరిగిన 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ చాంద్‌పాషాకు ఉత్తమ ఉద్యోగి అవార్డును జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ అందచేసారు. తనకు ఉత్తమ ఉద్యోగి అవార్డు రావడం పట్ల అవార్డు గ్రహీత సయ్యద్ చాంద్‌పాషా ఆనందోత్సవాలను వ్యక్తం చేసారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ చాంద్‌పాషాకు ఉత్తమ ఉద్యోగి అవార్డు



రావడం పట్ల ఆకళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ వై.సత్యనారాయణరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.ఆమోస్, అధ్యాపకులు గురవయ్య, భరత్, భాస్కర్, ఏసోబు, లక్ష్మణ్, ప్రమోదు, బాలకృష్ణ, సోమెన్‌రోజ్, సూర్యప్రకాష్, రికార్డు అసిస్టెంట్ లక్ష్మీ, వెంకటనారాయణ, అటెండర్



లలిత ప్రత్యేకంగా అభినందించారు.

# వాడవాడల్లో త్రివర్ణ పతాకాల ఆవిష్కరణ

**కామేపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:** కామేపల్లిలో 75వ,గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం కన్నుల పండువగా నిర్వహించారు.వేడుకలను పురస్కరించుకొని త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించి విశిష్టతను వివరించి స్వీట్లు పంపిణీచేశారు.తాహాశీల్దార్ కార్యాలయంలో తాహాశీల్దార్ సిహెచ్



సుధాకర్,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డి,రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి భూక్యా తారాదేవి, గ్రంధాలయంలో గ్రంథ పాలకురాలు ఎస్.లలితకుమారి,పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీర అర్జున్,హరినవాడ అంగన్‌వాడి కేంద్రంలో అంగన్‌వాడి టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ,గోపాలపురం పాఠశాలలో హెచ్‌ఎం ఎం.లక్ష్మయ్య,ఆర్‌కెపురం పాఠశాలలో హెచ్‌ఎం రత్నకిరణ్, పీహెచ్‌సీలో డాక్టర్ జి.శిరీష జాతీయ



పతాకాలను ఆవిష్కరించారు.కళాశాలలో ప్రిన్సిపాల్ విద్యాసాగర్,హైస్కూల్‌లో హెచ్‌ఎం శైల,స్వామి వివేకానందా సెంటర్‌లో గిరిజన మోర్చా రాష్ట్ర భూసంరక్షణ కన్వీనర్ భూక్యా శ్రీనునాయక్,కామేపల్లి బస్టాండ్ సెంటర్‌లో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు,రాజీవ్‌గాంధీ,మహాత్మాగాంధీ,ఇందిరాగాంధీ సెంటర్‌లలో ఎన్నమాల సుశీల,ఎర్రా తిరుపతిరావు,దీవెల రంగయ్య,కామేపల్లి క్రాసురోడ్డు ఆటో స్టాండ్‌లో ఎస్సై పి.ప్రవీణ్ కుమార్ పతాకాలను ఆవిష్కరించారు.ఈ వేడుకల్లో ఎంపిపి బానోత్ సునీత,వైఎస్ ఎంపిపి అజ్మీరా విజయలక్ష్మి,ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య,మాజీ ఎంపిటిసి దొడ్డిగర్ల సుందరం,అంతోటి అచ్చయ్య,బానోత్ రాందాస్,కార్యదర్శులు పెంద్ర అనిల్‌కుమార్,హట్కర్ పార్వతి,కాంట్రాక్టర్ రామళ్ల రామ్మూర్తి,ఏఈవో శ్రీకన్య, ఉపాధ్యాయుడు ఎండి మస్తాన్,గండమాల చందర్‌రావు, అజ్మీర కుమార్,అజ్మీరా రాందాసునాయక్,గ్రామ పెద్దలు కొమ్మినేని భద్రయ్య,కొర్ర రాములు,కోటగిరి రాము,మోసం యుగంధర్,వార్డు సభ్యులు కన్నమాల వెంకన్న,ప్రముఖ సామాజిక వేత్త చిలుముల రమేష్,మంద్రు పుల్లయ్య,చిప్పలపల్లి



పుల్లయ్య,చిప్పలపల్లి రఘుపతి,ఎస్ఎంసి చైర్మెన్ అమిరిబోయిన తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.కాగా విశిష్ట సేవలు అం దించిన వైద్యసిబ్బందికి డాక్టర్ జి.శిరీష ఈ సందర్భంగా పిహెచ్‌సిలో ప్రశంస పత్రాలను అందజేశారు. కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపివో ఎన్.దయామణి, పండితాపురం అంబేద్కర్ సెంటర్‌లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి, జనవరి 26, ప్రభాతవార్త**

సమసమాజ స్థాపనే ధ్యేయంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభదినం జనవరి 26. ఈ రోజున దేశ వ్యాప్తంగా భారతీయులైన లౌకిక, ప్రజాస్వామ్య, సోషలిస్టు వాదులు ఆనందంగా జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. ఈ సందర్భంగా మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు. తహశీల్‌దార్ కార్యాలయం నందు తహశీల్‌దార్ జగదీశ్వరప్రసాద్, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ అన్నపూర్ణ,



స్థానిక పోలీస్‌స్టేషన్ నందు యస్.ఐ షాహిన. వ్యవసాయాధికారి కార్యాలయంతో పాటుమండలంలోని పంచాయతీ కార్యాలయాలలో, వివిధ ప్రభుత్వ, ప్రవేటు విద్యాలయాలు, కార్యాలయాలలో జాతీయ పతాకావిష్కరణ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.




## ఉత్తమ పంచాయతీగా సీతంపేట ఎంపిక



**చింతకాని, జనవరి 26, ప్రభాతవార్త**

మండల పరిధిలోని సీతంపేట గ్రామ సర్పంచ్ నారపోగు కొండలరావు అభివృద్ధిలో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు ఉంచినందుకు పంచాయతీకి ఉత్తమ అవార్డు దక్కింది. 75వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని కొండల్‌రావు అందుకున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి తాగునీటికి, సాగునీటి కోసం ఎదురు చూపులు చూసిన ఈ గ్రామంలో ఈ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం కృషి చేశామన్నారు. అరకొర విద్యా సదుపాయాలతో వర్షం వస్తే సెలవు ప్రకటించే దీనస్థితిలో ఉన్న పాఠశాలను భావిభారత మాన వనరులను తయారు చేసే దిశగా ప్రాథమికోన్నత పాఠశాలను ప్రభుత్వ తోడ్పాటుతో ఆధునికంగా నిర్మించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామానికి మంజూరు చేసుకోవడంతో పాటు మౌలికంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా తమవంతు కృషి చేస్తున్నామన్నారు. తమకు గత ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీగా ఉన్న కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న పంచాయతీకి స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్ని విదాలుగా వెన్నంటి ఉంటూ తోడ్పాటు అందించి గ్రామ సంక్షేమ అభివృద్ధిలో కృషి చేశారని కొండలరావు పేర్కొన్నారు. భట్టి కృషితో సుమారు కోటి రూపాయలతో గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణం చేయడంతో పాటు రైతుల కోసం పంట పొలాల్లోని రోడ్లను తన పదవీ కాలంలో నిర్మించారన్నారు. తమ గ్రామం ఉత్తమ పంచాయతీగా ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని, కష్టానికి తగ్గ ఫలితం దక్కిందని సర్పంచ్ నిడమానూరు సంధ్య పేర్కొన్నారు. సర్పంచ్ నిడమానూరు సంధ్య వంశీకి ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, సహచర సర్పంచులు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## ఎంపిడిఓ, ఎంపిఓకు ఉత్తమ పురస్కార అవార్డులు



**చింతకాని, జనవరి 26, ప్రభాతవార్త**

మండల ఎంపిడిఓగా తేల్లూరి శ్రీనివాసరావు, ఎంపిఓ మల్లెల రవీంద్ర ప్రసాద్‌కు ఉత్తమ అధికార పురస్కారాలను కలెక్టర్ వి.పి.గౌతమ్ చేతుల మీదుగా అందుకున్నారు.మండలంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీలో ఉన్న ప్రజలకు సహాయసహకారాలతో ఉద్యోగ బాధ్యతలను తమవంతు శక్తివంచన లేకుండా కృషి చేశామన్నారు. ఆ శ్రమకు ఫలితం దక్కడమే ఈ అవార్డులని వారు అన్నారు. ఉత్తమ పురస్కారం అందుకున్న అధికారులకు మండలాల్లో ఉన్న మేధావులు, విద్యావంతులు, అధికారులు, నాయకులు, పలువురు అభినందనలు తెలిపారు.

# ఎస్పీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

### - పతాకావిష్కరణ చేసిన ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, జనవరి 26 - ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎందరో త్యాగధనుల ఫలితం, నేడు మనమంతా స్వేచ్ఛా వాయువులను పీలుస్తూ ఈ రోజు 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. వారిని ఎప్పుడూ మనం వారి త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. వారి



ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకో వాలని సూచించారు. కార్యక్రమంలో ఓఎస్డీ సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్,పాల్వంచ డీఎస్పీ



వెంకటేష్, సైబర్ క్రైమ్స్ డీఎస్పీ కృష్ణయ్య, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు, పోలీస్ అధికారల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, సీఐ లు, ఎస్సైలు, డీపీవో, ఐటీ, సిబ్బంది పాల్గొన్నారు.



# భళా ఐఏఎస్

### -నేలపై కూర్చుని పిల్లల కళా ప్రదర్శనలు తిలకించిన ఐఏఎస్

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో శుక్రవారం రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా జరిపారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ సతీ సమేతంగా ఈ వేడుకకు హాజరయ్యారు. జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం పిఓ ఐటీడీఏ అభివృద్ధికి సంబంధించిన నివేదికను సమర్పించారు. అనంతరం పిల్లలు ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలకు సిద్ధమయ్యారు. వేదికపైన సాంస్కృతిక ప్రదర్శనలు సాగుతుండగా, వేదికకు ముందు అతిథులు కుర్చీలలో కూర్చునేలా ఏర్పాట్లు జరిగాయి. కానీ ఇందుకు భిన్నంగా ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ కుర్చీలన్నీ తీసివేపించి నేలపైనే కూర్చున్నారు. తనతో పాటు తన సతీమణి, భద్రాచలం ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఇతర ఐటీడీఏ యూనిట్ అధికారులు నేలపైనే కూర్చొని ఆద్యాంతం సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. పిల్లలు డాన్స్‌లు చేస్తూ ఉంటే చప్పట్లు కొడుతూ వారిని ఉత్సాహపరిచారు. ఒక ఐఏఎస్ స్థాయి అధికారి నేలపై కూర్చొని సాంస్కృతిక ప్రదర్శనలు చూసిన సంఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. హంగు, ఆర్భాటాలతో హడావుడి చేసే ఈరోజుల్లో సాధారణ వ్యక్తిగా ఐటీడీఏ పీఓ ఐఏఎస్ స్థాయి అధికారి ఇలా రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనడం పలువురిని ఆశ్చర్యపరిచింది. భళా యువ ఐఏఎస్ అధికారి ప్రతీక్ అంటూ పలువురూ ప్రశంసించారు.



## జిల్లా ఉత్తమ రేంజ్ అధికారిగా జూలూరుపాడు ఎఫ్ఆర్వో

జూలూరుపాడు, జనవరి 26 - ప్రభాతవార్త:

జిల్లా ఉత్తమ రేంజ్ అధికారిగా జూలూరుపాడు ఎఫ్ఆర్వో అవార్డును అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన వేడుకల్లో ఆయన ఈ అవార్డుకు ఎంపికయ్యారు. జూలూరుపాడుతో పాటు చండ్రుగొండ రేంజ్ అదనపు బాధ్యతలను తీసుకొని సుమారు 11 నెలల పాటు సమర్థవంతంగా ఆయన సేవలు అందించారు. ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తూ అటవీశాఖ అభివృద్ధికి సేవలు అందించిన ఎఫ్ ఆర్వో సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది.

## డిసియంయస్ ఛైర్మన్‌గా "కొత్వాల"

### జిల్లా సహకారశాఖ ఉత్తర్వులు జారీ

ప్రభాతవార్త ఖమ్మం,జనవరి 26:



జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్‌గా (డిసియంయస్) కొత్వాల శ్రీనివాసరావును నియమిస్తూ ఖమ్మంజిల్లా సహకారశాఖ అధికారిణి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పాల్వంచ సొసైటీ ఛైర్మన్‌గా ఎన్నికై బ్యాంకు డైరెక్టర్ హోదాలో అప్పట్లో డిసియంయస్ వైస్ ఛైర్మన్ పదవి దక్కింది. ప్రస్తుత వైస్ ఛైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్న కొత్వాలకు ఛైర్మన్ పదవి వరించింది. తల్లాడ మండలం గంగదేవీపాడు సొసైటీ అధ్యక్షులు రాయల వెంకటశేషగిరిరావు డిసియంయస్ ఛైర్మన్‌పై అనర్హత వేటు పడింది. ఈ నేపథ్యంలో సహకారశాఖ నిబంధనల ప్రకారం శేషగిరిరావు పదవిని కోల్పోయారు. రాయల ఛైర్మన్‌గా ఎన్నికైన నాటినుండి నేటి వరకు సెంట్రల్‌బ్యాంకు నుండి తీసుకున్న రుణం సకాలంలో చెల్లించకపోవడంతో నిర్దేశించిన గడువు మీరడంతో ఆయన పదవీచ్యుతులయ్యారు. సుమారు 27 లక్షలు బకాయిలు పేరుకుపోవడంతో ఇటీవల కారును జప్తు చేశారు. ఆ మరుసటి రోజే అట్టి బకాయిలు చెల్లించడం జరిగింది.బ్యాంకు నిబంధనలకు విరుద్ధంగా గడువు లోపు చెల్లించకపోవడంతో అధికారులు పదవినుంచి తొలగించారు.

# పెండింగ్ నిర్మాణాలు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి



### ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, జనవరి 26 - ప్రభాతవార్త:

చిరు వ్యాపారులకు, వినియోగదారులకు సౌకర్యవంతంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాలు జరుగుతున్నాయని, నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని రైతు బజార్‌లో నిర్మాణం పూర్తి చేసుకున్న మార్కెట్ సముదాయాన్ని ప్రారంభించి వ్యాపారులకు అందుబాటులోకి తెచ్చారు. రోడ్ల వెంట, చెట్ల కింద, తాత్కాలిక షెడ్లలో వ్యాపారాలు చేసుకున్న ఇబ్బందులు పడుతున్న చిరు వ్యాపారులకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయాలు సౌకర్యవంతంగా ఉంటాయని అన్నారు. మిగిలిన సముదాయాలు త్వరిత గతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, కమిషనర్ రఘు, టీపీవో ప్రభాకర్, డీఈ రవి, ఏఈ రాము, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# బస్టాండ్ సుందరీకరణకు కృషి : ఎమ్మెల్యే జారె



చంద్రుగొండ, జనవరి 26 - ప్రభాతవార్త:

మండల కేంద్రమైన చంద్రుగొండలోని ఆర్టీసీ బస్టాండ్‌ను త్వరలోనే అన్ని హంగులతో సుందరీకరణ చేయనున్నట్లు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యేజారె ఆదినారాయణ అన్నారు. చంద్రుగొండ బస్టాండ్‌ను శుక్రవారం ఆయన సందర్శించి పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణీకులకు ఎలాంటి సౌకర్యం లేదని పలువురు ఎమ్మెల్యే జారెకి తెలిపారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బస్టాండ్ ఆవరణలోకి బస్సులు రావడం లేదని ప్రయాణీకులు తెలిపారు. బస్టాండ్ ఆవరణ అంతా చెత్తాచెదారంతో ఉండటంతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చంద్రుగొండ పంచాయతీ సెక్రటరీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్రటరీ పనితీరును డీపీవోకు ఫోన్ ద్వారా వివరించారు.స్థానికంగా సెక్రటరీ ఉండటం లేదని, చర్యలు తీసుకోవాలని అన్నారు. చంద్రుగొండ బస్టాండ్ తీరుపై కొత్తగూడెం ఆర్టీసీ డీఎం వెంకటేశ్వరరావుతో ఎమ్మెల్యే జారె ఫోన్‌లో మాట్లాడారు. సమ్మక్క సారక్క జాతర కారణంగా దృష్టి సారించడం కష్టమని, జాతర పూర్తి అయిన తర్వాత బస్టాండ్‌ను అన్ని హంగులతో సుందరీకరిస్తామని చెప్పారు. ఆయన వెంట ఎంపీపీ పార్వతి, మండల కాంగ్రెస్ నాయకులు సారేపల్లి శేఖర్, భోజ్య నాయక్, గోవిందరెడ్డి, ఏడుకొండలు, సురేష్ ఉన్నారు.

## ఆశేష జనుల నడుమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవం

### -ఎమ్మెల్యే డా.తెల్లంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

### - ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

భద్రాచలం ప్రభాతవార్త:



శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవం, జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, భద్రాచలం ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ముసుగులో ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజల వద్దకు వస్తుందని అన్నారు. భద్రాచల అభివృద్ధి దృశ్య డంపింగ్ యార్డ్ అలాగే కరకట్ట నిర్మాణం పొడిగింపు ఐదు గ్రామ పంచాయతీల విలీనం కొరకు నేను భద్రాచల పుర ప్రముఖుల సలహాలతో వివిధ పార్టీల ముఖ్య నాయకుల సలహాలు, సంప్రదింపులతో ముందుకు వెళతానని అన్నారు. రాబోయే గ్రాడ్యుయేషన్ ఎలక్షన్స్‌కి అందరూ ఓటర్ నమోదు కార్యక్రమం గ్రాడ్యుయేషన్ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని, వార్డులు వారీగా గ్రాడ్యుయేషన్ వారిని గుర్తించి వారిని ఓటు నమోదు చేసే కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కోరారు. రాబోయే రోజుల్లో డివిజన్ వ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సభ సమావేశాలు నిర్వహించుకోవడం జరుగుతుందని, అందిరికీ కూడా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రజా ఓటర్లకు ఏ సమస్య అయిన నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు ఇంచార్జి వారికి విన్నవించి దరఖాస్తు ఇవ్వవచ్చని తెలియజేశారు. అదేవిధంగా శుక్రవారం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు జన్మదినాన్ని పురస్కరించుకుని పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మాజీ నియోజకవర్గ ఇన్చార్జి మానే రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు తాండ్ర వెంకటరమణారావు, పార్టీ డివిజన్ నాయకులు తాళ్లపల్లి రమేష్, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు కోటగిరి ప్రమోద్, బీఆర్ఎస్ పార్టీ టౌన్ సెక్రటరీ రత్నం రమాకాంత్, పట్టణ నాయకులు తాండ్ర నరసింహారావు, పట్టణ నాయకులు బందారు నాగేశ్వరరావు, పట్టణ నాయకులు రేపాక పూర్ణచందర్‌రావు, బీసీ సెల్ డివిజన్ నాయకులు గండేపల్లి హనుమంతరావు, నాయకులు ఉడతా రమేష్, చాట్ల రవికుమార్, జి.వెంకటేశ్వర్లు, తాళ్ల రవికుమార్‌పాల్గొన్నారు.

# దక్షిణ భారతదేశంలో ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థ మన సింగరేణి

- దేశ వ్యాప్తంగా ఉన్న దాదాపు 20 పెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా
- స్వతంత్ర భారత అభివృద్ధికి వెలుగులు పంచుతున్న నల్లసూరీళ్లు మా కార్మికులు
- కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన సింగరేణి సీఎండీ బలరాం నాయక్
- ఉత్తమ సింగరేణి అధికారులు, సింగరేణీయన్‌లకు సన్మానం

*కొత్తగూడెం, జనవరి 26 - ప్రభాతవార్త:*

దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థగా మనం గత 13 దశాబ్దాలుగా విశేషమైన సేవలందిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలతో పాటు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుతో సహా దేశవ్యాప్తంగా ఉన్న



దాదాపు 20 పెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రాలకు మన సింగరేణి సంస్థ బొగ్గు అందిస్తోందని సింగరేణి సీఎండీ బలరాం నాయక్ అన్నారు. కొత్తగూడెం కార్పోరేట్ ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎస్అండ్‌పీసీ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సింగరేణీయన్లు, ఉత్తమ సింగరేణి అధికారులుగా ఎంపికైన వారిని సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యుత్ దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని, అంతేకాదు స్పాంజ్ ఐరన్, సిమెంట్, ఎరువులు, మందులు, సిరమిక్స్ లాంటి రెండు వేల పరిశ్రమలకు మన బొగ్గు సరఫరా చేస్తున్నామన్నాడు. తద్వారా ఆ పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయని, ఈ విధంగా మన కార్మిక సోదరులు, అధికారులు గనుల్లో పడుతున్న కష్టం చిందించే శ్వేదం నేడు దేశానికి వెలుగులు పంచుతోందన్నారు. ఈగణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వతంత్ర భారత అబివృద్ధికి వెలుగులు పంచుతున్న మా నల్లసూరీళ్లు మా కార్మిక సోదరులకు, అధికారులకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇకముందు కూడా ఇదే విధంగా అంకితభావంతో పనిచేస్తామని, జాతి సేవకు పునరంకితం అవుతామని మనందరి తరపున ఈ సందర్భంగా ప్రకటిస్తున్నామన్నారు. సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన ఈ నెల రోజుల కాలంలో నేను అనేక గనులు విజిట్ చేశానని, గని లోపల, బయట వందలాది మంది కార్మికులతో మాట్లాడానన్నారు. సంక్షేమం విషయంలో ఇప్పటికే మనం చాలా ముందున్నామన్నారు. కోట్ల రూపాయల ఖర్చు చేసి ఆధునిక యంత్ర పరికరాలను, ఐదు చోట్ల ఆక్సీజన్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యం 700 లక్షల టన్నులు, ఇంకా మిగిలిన కాలంలో మనం సాధించాల్సిన ఉత్పత్తి లక్ష్యం 160 లక్షల టన్నులు. ఇది సాధనయం కావాలంటే ఇకపై రోజుకు సింగరేణి మొత్తం మీద కనీసం 2.27 లక్షల టన్నల ఉత్పత్తి, 2.15 లక్షల టన్నుల రవాణా జరగాల్సి ఉందన్నారు. విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడం కోసం మనం నిర్మించిన 224 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు వియవంతంగా పనిచేస్తున్నామని, సింగరేణి చెల్లించే సుమారు 500 కోట్ల రూపాయల విద్యుత్ బిల్లులలో సగానికి పైగా ఇప్పుడు ఆదా అవుతోందన్నారు.

## సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన విద్యార్థినిలకు అభినందన

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:*




భద్రాచలం మెడికల్ కాలనీలో ఉన్న గౌతమి మోడల్ స్కూల్‌లో 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా తాళ్లూరి పంచాక్షరయ్య జాతీయ జెండాని ఆవిష్కరించారు. అనంతరం ఆ స్కూల్ విద్యార్థులైన అప్పారి ధన్యశ్రీ, గళ్ళ సరిత శ్రీ సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కి ఎన్నికైన సందర్భంగా తాళ్లూరి ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరు పంచాక్షరి, సిద్ధులు, జగన్నాథం ఈ ఇద్దరు పిల్లల్ని అభినందించారు. అలాగే వీరికి ప్రోత్సాహం అందించిన ఉపాధ్యాయులు కూడా అభినందించారు. అంతేకాకుండా ఈ ప్రాజెక్టు విజయవంతంగా సహాయపడిన గౌతమి మోడల్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపి పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాణి, బందుల రాము, కళ్యాణ్, షారుక్, రమా, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకర్షణగా నిలిచిన బాల అంబేద్కర్ అఖిల్

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:*



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అంబేద్కర్ వేషధారణలో బాల అంబేద్కర్‌గా చిన్నారి తోటమల్ల అఖిల్ రత్న ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. అఖిల్ భద్రాచలం సెయింట్ పాల్స్ స్కూల్‌లో 4వ తరగతి చదువుతుండగా శుక్రవారం జరిగిన రిపబ్లిక్ డే వేడుకలో అంబేద్కర్ వేషధారణలో హాజరయ్యాడు. అచ్చం బాల అంబేద్కర్‌ను పోలి ఉన్నాడని పలువురు ప్రశంసలు అందజేశారు. ఈ చిన్నారి అఖిల్ భద్రాచలం గిరిజన గురుకులంలో అధ్యాపకులుగా పని చేస్తున్న తోటమల్ల బాలయోగి, శాంతిప్రియల పెద్ద కుమారుడు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఘనంగా గణతంత్ర వేడుకలు

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*



75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు ఖమ్మం నగరంలోని 25వ డివిజన్‌లో అద్దంకి వారి వీధి, బేబీ మూన్ స్కూల్ గల్లీ, ఎస్సీ కాలనీ అజారయ్య నగర్, కుమ్మరి బజారు, మర్రి బావి సెంటర్, జాతీయ పతాక ఆవిష్కరణకు వడ్డెబోయిన నరసింహారావు సారధ్యంలో 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ జాతీయ పతాక ఆవిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ భాషా, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగిశెట్టి రాధాకృష్ణ, బండారు శ్రీను, చల్లా మోహన్ రావు, ఎం.ఈశ్వర్ లింగం, పెంటి లక్ష్మయ్య, డి.వెంకట్రావు, ఎలగందుల శీను, ఎండి.జానీ, ఎస్‌కే.కాజా, బాబా, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు బ్యులా రమ్య, ఉమా, జోష్నా, అచ్చిత, మన్సూర్, బి.గోనె రమాదేవి, మంగమ్మ, సుభద్ర పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కరకగూడెం మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ కే చంద్రశేఖర్ జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ..దేశం కోసం ఎందరో మహానభావులు చేసిన త్యాగాలను గుర్తు చేశారు. ఆరైలు హుస్సేన్,రాజు సిబ్బంది తధితరులు పాల్గొన్నారు..



## కలెక్టరేట్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

*కొత్తగూడెం,జనవరి 26 - ప్రభాతవార్త:*



75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం రాత్రి ఐడీవోసీ కార్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ... సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను అభినందించారు. అనంతరం వారికి మెమోంటోలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, అదనపుకలెక్టర్ రాంబాబు, డీఆర్వో రవీంద్రనాథ్, కలెక్టరేట్ ఏవో గన్యా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రశంసాపత్రం అందుకున్న తేజావత్ పంతులు

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*



ఖమ్మం జిల్లా డ్రైవర్ల సంఘం ప్రధాన కార్యదర్శి తేజావత్ పంతులుకు గణతంత్ర దినత్సోవం సందర్భంగా జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ ఖమ్మం వీపీ గౌతమ్, కమీషనర్ ఆఫ్ పోలీస్ ఖమ్మం సునీల్ దత్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. ఖమ్మం జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరాం సాగర్‌కు ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపిన వారిలో తెలంగాణ డ్రైవర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎండి.అబ్దుల్ హాకీం, జిల్లా వ్యవస్థాపకుడు హరినాధ్ రెడ్డి, ముక్య సలహదారులు బాబురావు, రాములు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ వీరా రెడ్డి, జాయింట్ సెక్రటరీ అఫ్జల్ పాషా, జానీ మియా, రఫీ, యాకూబ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా సంఘం కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండి.అబ్దుల్ హకీమ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం, గణతంత్ర విశేషాలను తెలిపారు. డ్రైవర్లు అందరికీ శుభాకాంక్షలు ప్రకటించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంగం జిల్లా కార్యదర్శి టి.పంతులు, ఫౌండర్ హరినాధ రెడ్డి, సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు వి.జే.కే.మూర్తి, సాగర్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్‌కే.నయిమ్, జిల్లా ముఖ్య సలహాదారులు ఎం.బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.రఫీ, ఎస్‌డి.యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*



రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ నగరపాలక సంస్థ కార్యాలయం నందు జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గణతంత్ర విశిష్టతపై వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## నేతలందరినీ సందర్భోచితంగా మననం చేసుకోవాలి -టీఎన్జీవోస్


భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



శుక్రవారం టీఎన్జీవో ప్రెసిడెంట్ డేక్క నరసింహారావు, జనరల్ సెక్రెటరీ గగ్గురి బాలకృష్ణ, అసోసియేట్ అధ్యక్షులు కటుకూరి నాగభూషణంల ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్థానిక టీఎన్జీవోస్ కార్యాలయం నందు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎందరో త్యాగదనుల ఫలితంగానే ఆనాడు భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, అట్టి నేతలందరినీ సందర్భోచితంగా మననం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు, జిల్లా నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్యామల శ్రీనివాస్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాదిక్ పాషా, గాంధీ లింగమూర్తి, పుల్లారావు, బాలకృష్ణ, వెంకట నరసయ్య, డేబిడ్‌రాజ్, అంజిబాబు, అపర్ణ, విజయ కుమారి, శ్రీదేవి, అన్వర్, నాగేశ్వరరావు, వెంకటేష్, భాస్కర్, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న ఎం.దేవదాసు

భద్రాచలం ప్రభాతవార్త:



గిరి బిడ్డల ఉన్నత లక్ష్యంగా పనిచేస్తున్న భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు సేవలను ప్రభుత్వం గుర్తించింది. శుక్రవార కొత్తగూడెం కలెక్టరేట్‌లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకలో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా చేతుల మీదుగా ఎం.దేవదాసు బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు, ప్రశంసా పత్రం స్వీకరించారు. సేవకు తగిన గుర్తింపు లభించిందని పలువురు ప్రిన్సిపాల్ ఎం.దేవదాసుని ఈ సందర్భంగా అభినందించారు.

## సానిటరీ సిబ్బందికి సన్మానం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

శుక్రవారం 18వ డివిజన్ నందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా డివిజన్ నందు ఉన్న శ్రీ నారాయణ ప్రైమరీ హై స్కూల్ కరస్పాండెంట్ సందీప్ కుమార్, పాఠశాల టీచర్స్ ఆధ్వర్యంలో 18వ డివిజన్ సానిటరీ డిపార్ట్మెంట్ జవాన్ కోలా రాంబాబుకి, సానిటరీ సిబ్బందికి విధి నిర్వహణను సక్రమంగా పాటిస్తున్న సన్మాన సత్కారం అందించారు.

## గాంధీచౌక్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

75వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గాంధీ చౌక్ సర్కిల్ నందు గాంధీ వారి విగ్రహానికి పూలమాలలు వేసి పతాక ఆవిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో తిలక్ మాట్లాడుతూ.. దేశంలో సేవలు చేసిన నేతలను స్మరిస్తూ వారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెండి బంగారు నగల శాఖ అధ్యక్షులు బందు సూర్యం, కార్యదర్శి నకిరేకంటి సతీష్, రాయపూడి వెంకట రామరావు, బూర్లే లక్ష్మి నారాయణ, గూడెపు నాగరాజు, తూములూరి లక్ష్మి నరసింహ రావు, మాడిశెట్టి మధన్, పెనుగొండ శ్రీనివాస్, కొమ్మొజు చారి, గడ్డం శ్రీనివాస్, మిట్టపల్లి వేణు, మేకల నాగేశ్వరరావు, రావురి వెంకటేశ్వర రావు, గోపు రామ్ రెడ్డి, గంధం కోటి, మామిడాల మహేష్, చట్టు మురళి, కుమ్మరికుంట్ల వంశీ, గుండపునేని ఉదయ్, జి.మణికంఠ, గరిడేపల్లి రాజేష్, మహేష్ రెడ్డి, ధనకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులుగా వి.కృష్ణంరాజు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 26 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్‌టీయూసీ) బ్రాంచి ఉపాధ్యక్షులుగా వత్సవాయి కృష్ణంరాజు నియమితులయ్యారు. నూతనంగా మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులుగా వత్సవాయి కృష్ణంరాజును నిమించినట్లు ఆ యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ బి.జనక్‌ప్రసాద్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెస్సీ నూతనంగా చేరిన ఉన్నత కార్యదర్శికి అబినందనలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా హోల్సేల్ కూరగాయాల మార్కెట్ కమిషన్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో(ఏఎంసీ) నూతనంగా చేరిన ఉన్నత కార్యదర్శి ప్రవీణ్ రెడ్డికి హోల్సేల్ కమిషన్ అసోసియేషన్ కమిటీ ఆధ్వరనంయలో పూల బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కార్యదర్శికి గణతంత్ర శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు తోట రామారావు, సెక్రటరీ గొల్ల అవినాష్, కార్యవర్గ సభ్యులు నల్లగట్ల వెంకటేశ్వర్లు, జక్కుల రామకృష్ణ, రాము, జె.లింగయ్య, అచ్చా వెంకన్న, నరసింహారావు, కే.వెంకన్న, రిటైల్ సంఘం ప్రెసిడెంట్ ఎండి.ఫజల్, సెక్రెటరీ కె.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్రదినోత్సవ వేడుకలు

అశ్వాపురం,జనవరి26,ప్రభాతవార్త.



75వ గణతంత్రదినోత్సవ వేడుకలను గురువారం మండలంలో అధికారులు ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ స్వర్ణలత ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో సీఐ రవీందర్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో రేంజర్ రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో అశ్వాపురం ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం కార్యాలయంలో సీఈఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్స్‌పాల్ సత్యప్రకాష్ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు విద్యార్దులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

పినపాక, జనవరి 26, ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు శుక్రవారం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, పౌరులు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, స్థానిక ఇ.బయ్యారం పోలీసు స్టేషన్‌లో సబ్ ఇన్స్‌పెక్టర్ వెంకటప్పయ్య, వెలుగు కార్యాలయంలో ఎపిఎం జ్యోతి, రైతు వేదిక భవనం కార్యాలయంలో వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, అటవీ శాఖ కార్యాలయంలో అటవీ రేంజ్ అధికారిణి తేజస్వి, ప్రభుత్వ పాఠశాలలో, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రయివేటు పాఠశాలలో యాజమాన్యం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు, పౌరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**-మణుగూరు మాంటిస్సోరి స్కూల్‌లో**

**రిపబ్లిక్ డే వేడుకల్లో ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 26 :

విద్యార్థులు ముఖ్యంగా రాజ్యాంగం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని తెలుసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలోని మాంటిస్సోరి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శ్రీ సత్యభాస్కర ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడటంలో ప్రతి ఒక్కరు ముందుండాలని అన్నారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి చదువుకున్న స్కూల్‌కు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ఐకస్ థామస్ మాట్లాడుతూ దేశ పురోభివృద్ధికి విద్య ఎంతో అవసరమని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మదన్‌మోహన్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం

**- వారంలో నిరుద్యోగులకు అవకాశం**

**- నాడు 25 లక్షలతో ఉచిత అంబులెన్స్**

**- హైదరాబాద్ తరహాలో అన్ని సదుపాయాలు**

**- వివిసి ట్రస్ట్ సియండి రాజేంద్రప్రసాద్**

ప్రభాతవార్త ఖమ్మం,జనవరి 26:



ఖమ్మం జిల్లాలో నిరుద్యోగుల కొరకు స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం స్థాపనకు అన్ని సిద్ధం చేశామని నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని వారంలో అందుబాటులోకి తీసుకువస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివిసి గ్రూప్ ట్రస్ట్ సియండి వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వివిసి కాంప్లెక్స్ నుండి మమత రోడ్ మీదుగా వివిసి సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం నిరుద్యోగులకు శుభ సూచకంగా ప్రకటించారు. తమ ట్రస్ట్‌ద్వారా 38 ఏళ్లనుండి వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి కుటుంబ సభ్యులుగా ఆదుకున్న ఏకైక సంస్థ తెలంగాణలో ఒకటని పేర్కొన్నారు. నాడు 25 లక్షలతో జిల్లా కలెక్టర్ ద్వారా ట్రస్ట్ తరపున ఖమ్మం మెడికల్ కళాశాలకు ఉచితంగా అంబులెన్స్ అందించామని వారి అభ్యర్థన మేరకు ఈరోజు వెంటిలేటర్‌ను కూడా ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. హైదరాబాద్ తరహాలో అన్ని సదుపాయాలు ఖమ్మంలో అందుబాటులోకి తీసుకువచ్చామని ప్రతిఒక్కరు వినియోగించు కోవాలని సూచించారు. రాజ్యాంగ ప్రధాత డాక్టర్ బిఆర్ అంబేత్కర్ స్ఫూర్తితో ఐకమత్యంతో ముందుకు సాగాలని పేదలకు ఏ అవసరం ఉన్నా తమ ట్రస్టు నిత్యం అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.

## భద్రాచలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధికారులు, పలు యూనియన్‌ల నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలాపణ చేశారు. త్యాగధనుల ప్రాముఖ్యతను వివరించారు. ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ పరితోష్ పంకజ్, సీఆర్వో కార్యాలయంలో ఈవో ఎల్.రమాదేవి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మంగీలాల్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, పోలీసు స్టేషన్‌లో సీఐ నాగరాజురెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేకాధికారి నాగలక్ష్మి, పంచాయతీ కార్యాలయంలో కార్యనిర్వహక అధికారి శ్రీనివాసరావు, ఆర్టీవో కార్యాలయంలో ఎంవీఐ తోట తిరుపతి, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ జాన్ మెల్టన్, గ్రంథాలయంలో గ్రంధ పాలకుడు జాని, ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.



# ప్రగతిలో సింగరేణి భూమిక కీలకం

-మణుగూరు ఏరియా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏరియా జీఎం దుర్గం రామచందర్

-ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 26 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియం నందు గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక ప్రగతిలో సింగరేణి సంస్థ భూమిక కీలకమైందన్నారు. రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడంలో ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తే సంస్థ లక్ష్యమని, ప్రత్యేకంగా కార్మికుల సంక్షేమానికి సంస్థ పెద్దపీట వేస్తుందన్నారు. సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలనే కాక అధికోత్పత్తిని సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్‌లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టికృషితో అధిగమించాలన్నారు. ముఖ్యంగా యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాదకత విషయంలో మణుగూరు ఏరియాపై ఎంతో నమ్మకం ఉందని, ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసిన నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడం ద్వారా ఏరియా ప్రత్యేకతను చాటుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశం మేరకు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాంనాయక్ ఆధ్వర్యంలో బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ ఉత్పాదకతలో ఎన్నో రికార్డులు సృష్టించబోతున్నామనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. 2023-24 ఏరియా వార్షిక లక్ష్యం 119.5 లక్షల టన్నుల ఉత్పత్తిని సమిష్టి కృషితో సాధిస్తామని ఆయన తెలిపారు. అనంతరం మణుగూరు ఏరియా అత్యుత్తమ ఉద్యోగులను సన్మానించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఎంతగానో ఆకట్టుకోగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.జాన్, ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, ఎం నర్సిరెడ్డి, వెంకటరమణ, జె.వీరభద్రరావు, శ్రీనివాసచారి, ఎస్.రమేష్, కె.వెంకట్రావ్, మదన్‌నాయక్, శ్రీనివాసమూర్తి, డాక్టర్ మేరీ విజయకుమారి, అనురాధ, అబ్దుల్ షబ్బీరుద్దీన్, సింగు శ్రీనివాసరావు, వి.రామేశ్వరరావు, అవినాష్, నరేష్, జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

**ఖమ్మం, జనవరి 26, ప్రభాతవార్త :**



75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌వీపి గౌతమ్ పతాకావిష్కరణ చేశారు. అంతకుముందు కలెక్టర్ జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి భారత రాజ్యాంగం

అదనపు కలెక్టర్ సత్యప్రసాద్

నూతన కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం,జనవరి 26, ప్రభాతవార్త :**



75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నూతన కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారుఅనంతరం . అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత భారత దేశ పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి భారత ప్రభుత్వానికి రాజ్యాంగం లేనందున 1935భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా పాలన కొనసాగిందన్నారు. కొత్తగా దేశ రాజ్యాంగాన్ని రూపొందించుటకు 1947ఆగస్టు 28న డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ నిర్మాణ కమిటీనీ ఏర్పాటు చేసి అతిపెద్ద రాజ్యాంగాన్ని లిఖించుకున్నామన్నారు. బ్రిటీష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దు చేస్తూ, జనవరి 26, 1950 నుండి నూతన రాజ్యాంగం అమలులోకి తెచ్చుకున్నామన్నారు. నాటి నుండి భారత దేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగం అవతరించిందని, ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛను, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని పూర్తి స్థాయిలో హక్కుగా పొందారని గుర్తు చేశారు. అర్హులు ప్రభుత్వ పథకాల లబ్ధిపొందేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతి.. సృతజనోత్సవ పరమార్థం...

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మల్లెంపాటి వీరభద్రరావు

అబ్బురపరిచిన ప్రియదర్శిని సృజనోత్సవ

**ఖమ్మం విద్యావిభాగం, జనవరి 26, ప్రభాతవార్త :** ప్రియదర్శిని విద్యాసంస్థల ఆధ్వర్యంలో 2రోజుల పాటు జరుగుతున్న సృజనోత్సవ్ టెక్నో, కల్చరల్ ఫెస్ట్ మొదటి రోజు 4జిల్లాల వ్యాప్తంగా 800ల మంది విద్యార్థినీలు 6అంశాలలో తమ ప్రతిభను చాటటానికి విచ్చేశారు. సృజనోత్సవ్ ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మల్లెంపాటి వీరభద్రరావు మాట్లాడుతూ... సైన్స్, టెక్నాలజీ శుక్రవారం ప్రపంచ గమనాన్ని మార్చే దిశగా మన ముందుకు వచ్చిందని, తద్వారా అన్ని రంగాల్లో ఉత్పాదక శక్తిని పెంచి విశాల మానవాళి అవసరాలు తీర్చాలని ఆ దిశగా పరిశోధనలు సాగాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. విద్యాసంస్థల అధినేత డా॥ కాటేపల్లి నవీన్‌బాబు మాట్లాడుతూ... 2దశాబ్దులుగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా విద్యా సంస్థలను నిర్వహిస్తున్నామని తదనుగుణంగానే యువ, స్పార్క్ తానా సాహిత్య ఉత్సవాలను నిర్వహించామని, అదే ఒరవడిలో ఇప్పుడు సృజనోత్సవ్ విద్యార్థినీలు ముందుకు తెచ్చామని అన్నారు. సృజనోత్సవ్ కన్వీనర్ ఆట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ... దశాబ్దాల పాటు యువశక్తికి ప్రేరణ కోసం ప్రియదర్శిని విద్యాసంస్థలు పాటుపడటాన్ని ఆశీర్వదిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వివిధ అంశాలలో 4జిల్లాల వ్యాప్తంగా 800ల మంది విద్యార్థినులు తరలి రావటం విద్యార్థినులలో ఉన్న ఆసక్తిని తెలియజేస్తోందని అన్నారు. టెక్నో, కల్చరల్ ఫెస్ట్ విధి విధానాలను సృజనోత్సవ్ కో ఆర్డినేటర్ ఎం శివకుమార్ వివరించారు. మొదటి రోజు సుమారు 2000ల మంది వివిధ కళాశాలలు, పాఠశాలలు విద్యార్థులు ప్రియదర్శిని విద్యాసంస్థల విద్యార్థినీలు తయారు చేసిన వివిధ ఆవిష్కరణలు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా॥ గోపాల్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్ వి రామారావు, ఎం వెంకటేశ్వరరావు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కనకం జనార్ధన్‌కు సతీవియోగం



- భారీగా తరలివచ్చిన ప్రముఖులు
- కేంద్ర రాష్ట్ర సంఘ నేతలు నివాళి

**ప్రభాతవార్త ఖమ్మం, జనవరి26:** తెలంగాణ రాష్ట్ర సహకార బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ చైర్మన్ మాజీ డిసిసిబి డైరెక్టర్ కనకం జనార్దన్ సతీమణి కనకం శారద తీవ్ర అనారోగ్యంతో బాధపడుతు శుక్రవారం మృతి చెందారు. ఖమ్మం నగరంలోని వారి స్వగృహంలో తుదిశ్వాస విడిచిన ఆమె మృతదేహాన్ని సహకార బ్యాంకు ఉద్యోగ సంఘాల కేంద్ర, రాష్ట్ర నేతలు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమెకు ముగ్గురు కుమారులు కలరు. ఆమె మృతి వార్త తెలియగానే జూబ్లీక్లబ్ సమీపంలోని కాల్వవొడ్డు నివాసానికి ఉమ్మడి ఖమ్మం జిల్లానుంచి పలువురు ప్రముఖులు భారీగా తరలివచ్చారు. రాజకీయాలకతీతంగా హాజరైన నాయకులు అంతిమ యాత్రలో పాల్గొని సంతాప సభ నిర్వహించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, జాతీయ సమితిసభ్యులు భాగం హేమంతరావు , జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, నాయకులు సింగు నరసింహారావు, యస్‌కే జానీమియా, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, గాదె లక్ష్మీనారాయణ, నూనె శశిధర్ శ్రద్ధాంజలి ఘటించారు. డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా



ప్రసాద్, నగర అధ్యక్షులు యండి జావీద్, సుడా మాజీ చైర్మన్ బచ్చువిజయ్‌కుమార్, మాజీ మంత్రి పిపి చిరుమామిళ్ల రవికిరణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిసిఎబిఇ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం నాగేందర్, ప్రధాన కార్యదర్శి వి. సురేందర్, జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు యం. రామస్వామి, ఓంప్రకాశ్, యం.రామకృష్ణ, ఫాక్స్ ఐఎటియుసిఎన్‌డిజి జనరల్ సెక్రటరి విప్పా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు యం.శ్రీనివాసరెడ్డి, డిసిబో ఎ.వి జయకుమారి,మున్నూరి కాపు సంఘం నేతలు కొత్త సీతారాములు, ఆకుల గాంధీ, శెట్టి రంగారావు, టియన్‌జీవోస్ జిల్లా కార్యదర్శి ఆర్‌వి సాగర్, టిసియన్‌జీవోస్ మాజీ అధ్యక్షులు కోలా రాంబాబు, బ్యాంకు ఉద్యోగులు, బంధువులు, స్నేహితులు జనార్ధన్‌రావును ఓదార్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. డిప్యూటీ సియం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫోన్‌లో పరామర్శించారు

## అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న తహసీల్దార్

**మునగాల, జనవరి 26 ప్రభాతవార్త**



జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని 2023 అసెంబ్లీ ఎన్నికలు, వివిధ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు ఉత్తమ అవార్డును జిల్లా జడ్జి, ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సిహెచ్. ప్రియాంక, వెంకటరెడ్డిల చేతుల మీదుగా కోదాడ నియోజకవర్గం నుండి ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికై అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆంజనేయులును పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.